# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ 9985337979

తెలంగాణ, ఆంధ్రప్రదేశ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 | సంచిక : 202 | శనివారం 27 జనవరి 2024 | పేజీలు : 8 | వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri


## అటు మాటల యుద్ధం ఇటు.. రాజ్‌భవన్‌లో 'ఎట్ హెూం'!



హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి రాజ్‌భవన్‌లో ఎట్ హెూం కార్యక్రమం జరుగుతోంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై ఆతిథ్యం ఇవ్వగా.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఏటా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రంలోని ప్రముఖులను గవర్నర్ రాజ్‌భవన్‌కు ఆహ్వానించి తేనీటి విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్న విషయం తెలిసిందే. అయితే ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గానీ.. ఆ పార్టీ తరఫున ముఖ్య నేతలెవ్వరూ హాజరుకాలేదు. ఎమ్మెల్సీలు బండ ప్రకాష్, గోరటి వెంకన్నలు మాత్రమే కార్యక్రమానికి హాజరయ్యారు. అధికారంలో ఉన్నా.. లేకున్నా గైర్హాజరు మాత్రం పరిపాటిగా వస్తోందనే విమర్శలు బీఆర్ఎస్‌పై గట్టిగానే వస్తున్నాయి. బీజేపీ నుంచి -మిగతా3లో



## సంక్షేమంలో సరికొత్త అధ్యాయం

- నియంతృత్వ ధోరణిని ప్రజలు సహించలేదు
- నియంతృత్వ ధోరణిని తెలంగాణ సమాజం సహించదు
- 'తెలంగాణలో గత పదేళ్లలో పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరించారు
- తెలంగాణ సమాజం ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు.
- హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో గణతంత్ర వేడుకల్లో గవర్నర్ జాతీయ జెండా ఆవిష్కరణ
- ప్రజలను ఉద్దేశించి ప్రసంగం
- విధ్వంసానికి గురైన వ్యవస్థల్ని పునర్నిర్మించుకుందాం
- సంక్షేమంలో తమ ప్రభుత్వం కొత్త అధ్యాయాన్ని లిఖిస్తుంది

హైదరాబాద్

'తెలంగాణలో గత పదేళ్లలో పాలకులు రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా వ్యవహరించారు. తెలంగాణ సమాజం ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఇటీవల ఎన్నికల్లో నియంతృత్వ ధోరణికి ప్రజలు తమ తీర్పు ద్వారా చరమగీతం పాడారు. అహంకారం, నియంతృత్వం చెల్లదని ప్రజలు స్పష్టమైన తీర్పు ప్రకటించారు. నియంతృత్వ ధోరణిని ప్రజలు సహించలేదు. మహెూన్నతమైన మన రాజ్యాంగాన్ని రాజ్యాంగకర్తలు ఎంతో ముందు చూపుతో తయారు చేశారని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో గవర్నర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, ఇతర అధికారులు స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్..సైనిక దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించారు. "బడుగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాజ్యాంగం మార్గదర్శకత్వంలో ముందుకెళ్లడం గర్వించదగ్గ విషయం. ఆ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు ముందుకెళ్తే ప్రజలు ఊరుకోరు. గడిచిన పదేళ్లల్లో అలాగే వ్యవహరించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే రాష్ట్రం సాధించుకున్నాం. నియంతృత్వం ధోరణితో వెళ్లడాన్ని తెలంగాణ సమాజం సహించదు. -మిగతా3లో




## అద్భుతం..

- చాట్‌జీపీటీని ఉపయోగించింది..
- దేశంలో ప్రతిష్టాత్మకమైన అవార్డ్‌ను సొంతం చేసుకుంది
- అకుటగావా అవార్డు ప్రధానం
- చాట్‌జీపీటీతో అద్భుతాలు


## పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించాలి



- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ భేటీ..
- ఎంపీలకు కేసీఆర్ దిశా నిర్దేశం
- ఎర్రవెల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో సమావేశం
- హాజరైన కేటీఆర్, హరీశ్, పార్టీ ఎంపీలు
- తెలంగాణ హక్కుల కోసం పోరాడే దళం బీఆర్ఎస్ పార్టీ ఒక్కటే
- తెలంగాణ హక్కుల సాధన కోసం గళం విప్పాలి
- వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ తరపున బలమైన వాదనలు వినిపించాలి.
- నాడైనా నేడైనా తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే సందర్భాల్లో అడ్డుకుని కాపాడలవలసిన బాధ్యత మరోసారి బీఆర్ఎస్ ఎంపీలదే

సిద్ధిపేట

కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. ఎర్రవల్లిలోని ఆయన ఫాంహౌస్‌లో జరిగిన ఈ సమావేశంలో పార్లమెంటు ఉభయ సభల్లో, పలు అంశాలపై అనుసరించాల్సిన వ్యూహాలు, చర్చించాల్సిన విధానాలపై ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, పార్టీ పార్లమెంటరీ నేతలు కే కేశవరావు, నామా నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడే దళం బీఆర్ఎస్ పార్టీ ఒక్కటేనని కేసీఆర్ అన్నారు. రాబోయే పార్లమెంటు సమావేశాల్లో బీఆర్ఎస్ ఎంపీలు తెలంగాణ హక్కుల సాధన కోసం గళం విప్పాలన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ తరపున బలమైన వాదనలు వినిపించాలి. నదీ జలాల కేటాయింపులు, ఉమ్మడి ఆస్తుల పంపకాలతో పాటు పెండింగ్‌లో వున్న రాష్ట్ర విభజన -మిగతా3లో



## భిన్నత్వంలో ఏకత్వం..

- ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు..
- జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి..
- ఆరు గుర్రాలు పూన్చిన వాహనంలో వచ్చిన ముర్ము, మేక్రాన్
- వేడకులకు హాజరైన వారికి ప్రధాని మోదీ అభివాదం
- ఢిల్లీ గగనతలంలో దూసుకెళ్లిన రాఫెల్ ఫైటర్ జెట్లు
- రిపబ్లిక్ వేడుకల సందర్భంగా ఢిల్లీ గగనతలంలో దూసుకెళ్లిన రాఫెల్ యుద్ధ విమానాలు
- పరేడ్‌లో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించిన ఫ్రెంచ్ కంటింజెంట్
- వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రాన్స్ అధ్యకక్షుడు మాక్రాన్



## శతాబ్దాల నాటి పాత స్నేహం మనది

- భారత్ పట్ల మాల్దీవుల అధ్యక్షుడి మైత్రీ గీతం
- ఇటీవల లక్షద్వీప్ అంశంలో భారత్, మాల్దీవుల మధ్య మాటల యుద్ధం
- నోరు పారేసుకున్న మాల్దీవుల నేతలు
- చైనాతో మరింత దోస్తీకి యత్నించిన మాల్దీవుల అధ్యక్షుడు
- ఇవాళ భారత గణతంత్ర దినోత్సవం
- మనది లోతైన చుట్టరికం అంటూ మహ్మద్ ముయిజ్జు ప్రకటన

## తెలంగాణ నుంచే బీజేపీ ఎన్నికల శంఖారావం


- 28న తెలంగాణకు కేంద్రమంత్రి అమిత్ షా...
- మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు బిజీ బిజీ
- మహబూబ్ నగర్‌లో జరగనున్న పార్టీ క్లస్టర్ సమావేశంలో పాల్గొననున్న కేంద్రమంత్రి
- ఆ తర్వాత కరీంనగర్ కార్యకర్తల సమావేశానికి హాజరు
- దేశంలోనే మొదటి క్లస్టర్ మీటింగ్ ఈ నెల 28న పాలమూరులో ఏర్పాటు
- ఈ నెల 28న అమిత్ షా తెలంగాణ పర్యటన
- దేశ వ్యాప్తంగా పార్లమెంట్ నియోజక వర్గాలను 143 క్లస్టర్స్‌గా విభజన
- తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలను 5 క్లస్టర్స్‌గా విభజన

హైదరాబాద్

తెలంగాణ నుంచే బీజేపీ ఎన్నికల శంఖారావం పూరించ నుంది. దేశ వ్యాప్తంగా పార్లమెంట్ నియోజక వర్గాలను 143 క్లస్టర్స్‌గా విభజించగా, తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలను 5 క్లస్టర్స్‌గా విభజన చేశారు. దేశంలోనే మొదటి క్లస్టర్ మీటింగ్ ఈ నెల 28న పాలమూరులో ఏర్పాటు చేయనున్నారు. క్లస్టర్ మీటింగ్‌కు కేంద్ర హెూంశాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా హాజరుకానున్నారు. ఈ నెల 28న అమిత్ షా తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 28న ఆయన మూడు జిల్లాల్లో పర్యటించనున్నారు. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 28న తెలంగాణకు రానున్నారు. మరికొన్ని నెలల్లో పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయి. లోక్ సభ ఎన్నికల్లో -మిగతా3లో



# భిన్నత్వంలో ఏకత్వం



**ఢిల్లీ:** దేశ వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జనవరి 26న ఉదయాన్నే జెండా ఆవిష్కరించారు. వేడుకలకి చీఫ్ గెస్ట్‌గా ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ హాజరయ్యారు. ముర్ముతో కలిసి మాక్రాన్ సంప్రదాయ గుర్రపు బగ్గీలో వేదిక వద్దకు వచ్చారు. దాదాపు 38 ఏళ్ల తరువాత గణతంత్ర వేడుకల్లో బగ్గీని వినియోగించారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దంపతులు, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, నిర్మల సీతారామన్ తదితరులు హాజరయ్యారు. ఇవాళ ఉదయాన్నే జాతీయ వార్ మెమోరియల్‌ను ప్రధాని సందర్శించడం, నివాళులర్పించడంతో గణతంత్ర వేడుకలు ప్రారంభమయ్యాయి. తరువాత సైనికుల కవాతు, శకటాల ప్రదర్శన, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

**భిన్నత్వంలో ఏకత్వం..**

దిల్లీలోని కర్తవ్య పథ్ లో జరుగుతున్న రిపబ్లిక్ డే-2024 వేడుకల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ బృందంలో 1500 మంది నృత్యకారులు భిన్నత్వంలో ఏకత్వం అనే సందేశాన్ని అందించారు. వేషభాషలు వేరైనా మనమంతా ఒకటే అనే భావన కలిగించారు.

**అయోధ్య థీమ్‌తో..**

అయోధ్య థీమ్ తో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర శకటం ప్రదర్శితమవుతోంది. 'అయోధ్య: వీక్షిత్ భారత్-సమ్రాధ్ విరాసత్' ఆధారంగా ఈ శకటాన్ని రూపొందించారు. ముందు భాగం రామ్ లల్లా చిన్ననాటి రూపాన్ని తయారు చేశారు. ప్రాణప్రతిష్ఠకు గుర్తుగా ఈ థీమ్ తో శకటాన్ని ప్రదర్శిస్తున్నారు.

**శకటాల ప్రదర్శన..**

గణతంత్ర వేడుకల పరేడ్ లో భాగంగా కర్తవ్య పథ్ లో రాష్ట్రాల శకటాలు పరుగులు తీస్తున్నాయి. ఇప్పటికే హరియాణా, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన శకటాలను ప్రదర్శించారు.

**విశేషంగా ఆకట్టుకున్న ఏపీ,తెలంగాణ శకటాలు**

రిపబ్లిక్ డే వేడుకల్లో ఆకట్టుకున్న ఏపీ, తెలంగాణ శకటాలు

డిజిటల్ క్లాస్‌రూమ్ శకటాన్ని ప్రదర్శించిన ఆంధ్రప్రదేశ్

డెమొక్రసీ ఎట్ గ్రాస్ రూట్ లెవెల్స్ శకటాన్ని ప్రదర్శించిన తెలంగాణ

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన త్రివిధ దళాల మహిళా కంటింజెంట్ మార్చ్‌ఫాస్ట్

రిపబ్లిక్ డే వేడుకల్లో త్రివిధ దళాల మహిళా కంటింజెంట్ మార్చ్‌ఫాస్ట్

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మార్చ్ ఫాస్ట్

లేచి నిలబడి అభినందనలు తెలిపిన వీక్షకులు

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

రిపబ్లిక్ డే వేడుకల్లో ఆకట్టుకుంటున్న శకటాల ప్రదర్శన ఆసక్తిగా తిలకించిన రాష్ట్రపతి ముర్మ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్, ప్రధాని మోదీ పరేడ్ తిలకిస్తున్న రాష్ట్రపతి ముర్మ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మాక్రాన్‌కర్తవ్యపథ్‌లో రిపబ్లిక్ డే పరేడ్ తిలకిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ముర్మ వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్, కేంద్ర మంత్రులు ఉత్సాహంగా సాగిన మార్చ్‌ఫాస్ట్

**గుర్రపు బగ్గీ వెనుక ఆసక్తికర కథ!**

ఇవాళ జనవరి 26న భారత రిపబ్లిక్ డే వేడుకలు దేశ రాజధాని ఢిల్లీలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ ఏడాది భారత గణతంత్ర ఉత్సవాలకు విశిష్ట అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మేక్రాన్ విచ్చేశారు. కాగా, మేక్రాన్ రాష్ట్రపతి భవన్ నుంచి భారత ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ముతో కలిసి ఓ ప్రత్యేక గుర్రపు బగ్గీలో రిపబ్లిక్ డే పరేడ్ కు వేదికగా నిలిచిన కర్తవ్య పథ్ కు తరలి వచ్చారు.

ఆరు గుర్రాలు పూన్చిన ఈ వాహనం వెనుక ఎంతో చరిత్ర ఉంది. సాధారణంగా రిపబ్లిక్ డే పరేడ్ కు హాజరయ్యే విదేశీ అతిథులను సాయుధ లియోసిన్ వాహనంలో తీసుకువస్తారు. అయితే, సుదీర్ఘ విరామం తర్వాత ఈ గుర్రపు బగ్గీని వినియోగించారు.

ఇది బ్రిటీష్ వలస పాలన నాటి వాహనం. అప్పట్లో దీంట్లో వైస్రాయ్ ప్రయాణించేవారు. అతి ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాల్లోనే దీన్ని ఉపయోగించేవారు. అయితే స్వాతంత్ర్యం వచ్చాక దేశ విభజన జరగడం తెలిసిందే. భారత్, పాకిస్థాన్ విడిపోయే సమయంలో ఈ విలాసవంతమైన గుర్రపు బగ్గీ ఎవరికి దక్కాలన్న దానిపై పేచీ వచ్చింది. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఇరు దేశాల అంగీకారంతో టాస్ వేశారు. భారత్ తరపున కల్నల్ ఠాకూర్ గోవింద్ సింగ్, పాకిస్థాన్ తరపున సైన్యాధికారి సహాబ్ జాదా యాకూబ్ ఖాన్ టాస్ లో పాల్గొన్నారు. అయితే, ఆ నాణెం భారత్ కు అనుకూలంగా పడడంతో అరుదైన వాహనం భారత్ సొంతమైంది.

దీన్ని కొన్నాళ్లపాటు రాష్ట్రపతి వినియోగించారు. పార్లమెంటులో పదవీ ప్రమాణ స్వీకారం కోసం రాష్ట్రపతి భవన్ నుంచి పార్లమెంటుకు వెళ్లేటప్పుడు ఉపయోగించారు. రిపబ్లిక్ డే ఉత్సవాల ముగింపు కార్యక్రమం 'బీటింగ్ ద రిట్రీట్' లోనూ ఇది దేశాధ్యక్షుడి వాహనంగా వినుతికెక్కింది. అయితే, ఇది ఓపెన్ టాప్ వాహనం కావడంతో కాలక్రమంలో భద్రతా కారణాల రీత్యా దీన్ని పక్కనపెట్టేశారు. దీనిస్థానంలో బుల్లెట్ ప్రూఫ్ కార్లు రంగప్రవేశం చేశాయి. మళ్లీ 2014లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ 'బీటింగ్ ద రిట్రీట్' కార్యక్రమానికి హాజరవుతూ దీంట్లోనే ప్రయాణించారు.

ఈ గుర్రపు బగ్గీ బంగారు తాపడం చేసిన రిమ్ములు, ఎర్రని వెల్వెట్ వస్త్రంతో కూడిన ఇంటీరియర్స్ తో, అశోక చక్ర ముద్రతో ఎంతో ఠీవిగా ఉంటుంది.

## మరాఠా రిజర్వేషన్ ఉద్యమం.. ప్రభుత్వానికి అల్టిమేటం



**ముంబయి:** మహారాష్ట్రలో మరాఠా కోటా ఉద్యమం మరోసారి తెరమీదకు వచ్చింది. ప్రభుత్వానికి మరాఠా ఉద్యమ నాయకుడు మనోజ్ జరాంగే అల్టిమేటం జారీ చేశారు. రేపు(శనివారం) ఉదయం 11 గంటల వరకు తమ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలని గడువు విధించారు. మరాఠా కోటా అంశంలో ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ జారీ చేయాలని జరాంగే డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ముంబయిలోని ఆజాద్ మైదానంలో పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ప్రభుత్వ ప్రతినిధి బృందంతో సమావేశం అనంతరం పొరుగున ఉన్న నవీ ముంబైలోని శివాజీ చౌక్‌లో నిరసనకారులను ఉద్దేశించి జరాంగే ప్రసంగించారు. "నేను రేపు మధ్యాహ్నం 12 గంటలకు నా నిర్ణయం తీసుకుంటాను. ఒకవేళ మేము ఆజాద్ మైదాన్‌కు వెళితే.. నేను దానిని వెనక్కి తీసుకోను" అని జరాంగే చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యలో రిజర్వేషన్లు మంజూరు చేసే వరకు నిరసనకారులు ఆందోళనను మధ్యలోనే ఆపేది లేదని ఆయన పిలుపునిచ్చారు. అయితే.. మరాఠా ఉద్యమకారుల డిమాండ్లను ఆమోదించినట్లు మహారాష్ట్ర మంత్రి దీపక్ కేసర్కర్ చెప్పారు. ప్రభుత్వ విధానాల ప్రకారం వాటిని అమలు చేస్తామని అన్నారు.

## సీఎం పదవి నితీష్‌కే.. ఇద్దరు బీజేపీ డిప్యూటీలు



**పాట్నా:** బీహార్‌లో నితీష్ కుమార్ సారథ్యంలోని మహాకూటమి ట్టనిలువుగా చీలనుందా? జేడీయూ, ఆర్జేడీ మధ్య తలెత్తిన లుకలుకలు పతాకస్థాయికి చేరుకున్నాయా? కమలనాథులతో తిరిగి నితీష్ జేడీయూ పొత్తు పెట్టుకుని అధికారం కొనసాగించనుందా? అవుననే స్పష్టమైన కథనాలు వెలువడుతున్నాయి. బీజేపీ మద్దతుతో నితీష్ కుమార్ ఏడోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నట్టు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. బీజేపీ నుంచి ఇద్దరు ఉప ముఖ్యమంత్రులు నితీష్ క్యాబినెట్‌లోకి రానున్నారని, ఈనెల 28వ తేదీ ఆదివారంనాడు నితీష్ తిరిగి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే అవకాశాలున్నాయని వారంటున్నారు. జేడీయూ,ఆర్జేడీ విభేదాలతో ఆర్జేడీ నేత లాలూ యాదవ్ కూడా ప్రభుత్వాన్ని ఏర్పరిచే ప్రయత్నంలో పడ్డారు. రాష్ట్రంలో అధికారంలో కొనసాగేందుకు 122 సీట్ల మార్కును చేరుకునేందుకు లాలూ యాదవ్ పావులు కదుపుతున్నారు. మహాకూటమి నుంచి నితీష్ కుమార్ ఉపసంహరించుకున్న సందర్భంలో ప్రభుత్వాన్ని నిలబెట్టడానికి ఆర్జేడీకి ఇంకా 8 మంది ఎమ్మెల్యేలు అవసరమవుతుంది. దీంతో జితన్‌రామ్ మాంఝీ కుమారుడు సంతోష్ మాంఝీని మాహాకూటమిలో చేర్చే ప్రయత్నం చేశారు లాలూ. ఇందుకు సంతోష్ మాంఝీకి లోక్‌సభ స్థానాలతో పాటు ఉప ముఖ్యమంత్రి పదవిని కూడా ఆఫర్ ఇచ్చారని సమాచారం. ఇందుకు నో చెప్పినట్లు మాంఝీ వెల్లడించారు.

బిహార్‌లో కాంగ్రెస్, జేడీయూ, ఆర్జేడీల సహా స్థానిక పార్టీలతో ఏర్పడిన మహాకూటమికి జేడీయూ నేత నితీష్ కుమార్‌కు స్వస్తి పలకనున్నారని రెండు రోజులుగా రాజకీయ వర్గాలు కోడై కూస్తున్నాయి. ఇండియా కూటమి నుంచి పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లో భగవంత్ మాన్ తర్వాత కీలక నేత నితీష్ తప్పుకోనున్నారు. మాహా కూటమి నుంచి బయటకు వచ్చి బీజేపీతో జతకట్టి మళ్లీ సీఎంగా పదవి చేపట్టనున్నారని సమాచారం. ఈ అనుమానాలను నిజం చేస్తూ అటు.. రాహుల్ చేపట్టే న్యాయ్ యాత్రకు కూడా బిహార్‌లో హాజరుకాబోమని నితీష్ వర్గాలు తెలిపాయి. కర్పూరీ ఠాకూర్‌కి కేంద్రం భారత రత్న ప్రకటించిన అనంతరం జేడీయూ, ఆర్జేడీ మధ్య ఇటీవల విభేదాలు తారాస్థాయికి చేరాయి.

బిహార్లో 2020లో ఏర్పాటైన మహాఘట్‌బంధన్ సంకీర్ణ సర్కారు నిత్యం కలహాలమయంగానే సాగుతూ వస్తోంది. ముఖ్యంగా తేజస్విని సీఎం చేసి తప్పుకోవాలని లాలు కొంతకాలంగా పట్టుబడుతుండటంపై నితీశ్ గుర్రుగా ఉన్నారు. జేడీ(యూ) తాజా మాజీ అధ్యక్షుడు లలన్ సింగ్ సాయంతో ఆ పార్టీ నుంచి డజను మంది ఎమ్మెల్యేలను లాగేసేందుకు లాలు ఇటీవల గట్టి ప్రయత్నమే చేశారు. దాన్ని సకాలంలో పసిగట్టిన నితీశ్ లలన్‌కు ఉద్వాసన పలికి తానే పార్టీ అధ్యక్ష పదవి చేపట్టారు. ఈ ఉదంతంతో ఆర్జేడీతో విభేదాలు తారస్థాయికి చేరాయి. లాలు, నితీశ్‌లిద్దరికీ రాజకీయ గురువైన బిహార్ దివంగత సీఎం కర్పూరి ఠాకూర్ శత జయంత్యుత్సవాల సందర్భంగా బుధవారం నితీశ్ చేసిన వ్యాఖ్యలు విభేదాలకు మరింతగా ఆజ్యం పోశాయి

**అసెంబ్లీ రద్దు కాదు...**

అసెంబ్లీని రద్దు చేయడం కానీ, ఎన్నికలకు వెళ్లడం కానీ ఇప్పటికిప్పుడు జేడీయూ ఆలోచనగా లేదని చెబుతున్నారు. వచ్చే ఏడాది ఎలాగూ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున తిరిగి ఎన్నికలకు వెళ్లడం కంటే లోక్‌సభ ఎన్నికలపైనే దృష్టి సారించాలని జేడీయూ ఆలోచనగా ఉందంటున్నారు. సీఎంగా కొనసాగేందుకు ఎప్పటికప్పుడు పొత్తులు మార్చడంలో సిద్ధహస్తుడిగా పేరున్న నితీష్ ఈనెల 28వ తేదీన అనుకున్న ముందస్తు కార్యక్రమాలను కూడా రద్దుచేసుకున్నారని చెబుతున్నారు. అదేరోజు బీజేపీ మద్దతుతో ఆయన ఏడోసారి సీఎంగా ప్రమాణస్వీకారం చేసే అవకాశాలు లేకపోలేదంటూ ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి.


## ఖరీదైన బ్యాగ్ గిఫ్ట్.. దక్షిణ కొరియా రాజకీయాల్లో దుమారం



ఓ ఖరీదైన బ్యాగ్ దక్షిణ కొరియా రాజకీయాల్లో చిచ్చుపెట్టింది. దీనికి గల కారణం దక్షిణ కొరియా మొదటి మహిళ ఆ బ్యాగ్ గిఫ్ట్‌గా స్వీకరించటమని ఆరోపణలు వస్తున్నాయి. దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ భార్య కిమ్ కియోన్ హీ(దక్షిణ కిరియా మొదటి మహిళా) రెవ్ అబ్రహం చోయ్ అనే ఓ పాస్టర్ నుంచి ఓ ఖరిదైన డియోర్ బ్యాగ్‌ను కానుకగా స్వీకరించినట్లుగా తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం ఈ వ్యవహారం దక్షిణి కొరియా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. అక్కడి చట్టాల ప్రకారం ఒక మిలియన్ వాన్(రూ. 62,160) కంటే విలువైన వస్తువులు, కానుకలు, బహుమతుల స్వీకరించరాదు. అలా తీసుకుంటే దాన్ని అక్కడి చట్టాలు లంచంగా పరిగణిస్తాయి. దక్షిణా కొరియాలో లంచం వ్యతిరేక చట్టం చాలా కఠినంగా అమల్లో ఉంది. ఈ క్రమంలో దేశ మొదటి మహిళ సుమారు మూడు మిలియన్ వాన్స్( సుమారు రూ. 1,86,811) విలువైన డియోర్ బ్యాగ్‌ను ?అబ్రహం చోయ్ నుంచి ఆమె స్వీకరించటం రాజకీయంగా దుమారం రేపుతోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో దక్షిణ కొరియాలో జరగనున్న అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ కిమ్ కియోన్ హీ ఖరిదైన బ్యాగ్ వ్యవహారం అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు తల నొప్పిగా మారింది. రెవ్ అబ్రహం చోయ్ నుంచి కిమ్ కియోన్.. ఓ ఖరిదైన డియోర్ బ్యాగ్‌ను బహుమతిగా తీసుకున్నట్లు గతేడాది నవంబర్‌లో ఓ రహస్య కెమెరా ఫుటేజీ ద్వారా బయటపడింది. అయితే రెవ్ అబ్రహం చోయ్ ఆ బ్యాగ్‌ను కొనుగోలు చేసి కిమ్ కియోన్‌కు తన ఆఫీసులో కలవటానికి వెళ్లి ఆమె ఇవ్వడాని ప్రయత్నించినట్టు తెలుస్తోంది. ఇక.. ఇలాంటి విలువైన వాటిని ఎందుకు తీసుకువస్తున్నారని ఆమె ప్రశ్నించినట్లు సమాచారం. మరోవైపు ఆమె ఆ బ్యాగ్‌ను కూడా తీసుకున్నట్లు ఆ వీడియోలో కనిపించటం లేదని స్థానిక మీడియా పేర్కొనటం గమనార్హం. అయితే ఈ బ్యాగ్ అధ్యక్ష కార్యాలయంలో గుర్తించబడింది. దీంతో ప్రతిపక్షాలు అధ్యక్షుడి భార్య చట్టవ్యతిరేకంగా బ్యాగ్ రూపంలో లంచం తీసుకుందని ఆరోపిస్తూ.. అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వటంతో పాటు క్షమాపణ చెప్పాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి.

ఇప్పటికే మైనార్టీ ప్రభుత్వంగా కొనసాగుతున్న అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌పై రాజకీయ ఒత్తిడి పెరుగుతోంది. అదీకాక ఈ వ్యవహారం.. ఏప్రిల్ 10న జరగబోయే అధ్యక్ష ఎన్నికలపై యూన్ సుక్ యోల్ చెందిన పీపుల్ పవర్ పార్టీపై ప్రతికూల ప్రభావం చూపనుందని చర్చ జరుగుతోంది.

## అద్భుతం..




చాట్‌జీపీటీ! టెక్ ప్రపంచంలో ఇప్పుడు ఏ నలుగురు ఒక చోట కలిసినా దీనిపేరే వినబడుతుంది. అంతకు మించి జాబ్ మార్కెట్‌ను శాసించే స్థాయికి చేరుకోవడంతో.. అత్యంత కీలక రంగమైన టెక్నాలజీతో పాటు ఇతర రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. దీనికి తోడు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ కంపెనీలన్నీ చాట్‌జీపీటీని వినియోగిస్తున్నాయి. ఉద్యోగుల్ని తొలగిస్తున్నాయి. దీంతో చాట్జీపీటీ పేరు వింటేనే ఉద్యోగస్తులు ఆందోళనకు గురవుతున్నారు. అయితే, ఈ తరుణంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్‌జీపీటీ టూల్స్‌తో ఉద్యోగాలు పోతాయనే ఆందోళనను పక్కన పెట్టేసి..దాన్ని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు చేయొచ్చని అంటుంది ఓ యువతి. అంతేకాదు, చేసి చూపించింది కూడా. ఈ ఏఐ టూల్‌ను ఉపయోగించి దేశంలోనే అత్యున్నత పురస్కారాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఈ అంశం టెక్ ప్రపంచంలో ఆసక్తికరంగా, ఆందోళనకరంగా మారింది. ఎందుకంటే?

అకుటగావా అవార్డు ప్రధానం

జపాన్‌కు చెందిన రీ కుడాన్ 33 ఏళ్ల సాహితి వేత్త (%హాఙవతీఖుతీఎ ంఎష్ట్రశీశ్రీఖుతీ%). ఇటీవల ఆమె సాహిత్య రంగంలో ప్రతిష్టాత్మకమైన జపాన్ సాహిత్య పురస్కారం 'అకుటగావా' అవార్డును సొంతం చేసుకున్నారు. అకుటగావా అవార్డును సాహిత్య రంగంలో అసమానమైన ప్రతిభను కనబరిచినందుకు గాను జపాన్ ప్రభుత్వం ప్రధానం చేస్తుంది. తాజాగా, అకుటగావాను టోక్యో-టు డోజో-టు (టోక్యో సానుభూతి టవర్) పేరుతో నవల రాసిన రచయిత్రి కుడాన్ పేరును జపాన్ ప్రభుత్వం ప్రకటించింది.

చాట్‌జీపీటీతో అద్భుతాలు

ఈ నేపథ్యంలో కుడాన్ తాను రాసిన నవలకు అవార్డును సొంతం చేసుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఏఐ టూల్ చాట్ జీపీటీతో ఇది సాధ్యమైందంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఇది చాట్‌జీపీటీ ఉపయోగించి రాసిన నవల. ఇందులో మొత్తం 5 శాతం మాత్రమే నేరుగా రాసింది. వర్క్ ప్రొడక్టివిటీ విషయంలో, నాలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు చాట్‌జీపీటీని మరింతగా వినియోగించాలని అనుకుంటున్నాను' అని అన్నారు.

ప్రశంసలు.. విమర్శలు

కుడాన్ నవలపై దేశ వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తాయి. అదే సమయంలో ఏఐని ఉపయోగించి తాను ఈ నవల రాసినట్లు బహిర్గతం చేయడం వివాదాస్పదంగా మారింది. సాహిత్యంతో పాటు ఇతర అత్యున్నత పురస్కాల కోసం ఏఐని ఉపయోగించేందుకు రచయితలు పోటీపడతారేమోనన్న సందేహాలు నెలకొన్నాయి. దీనిపై ఇప్పుడు జపాన్ రచయితలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాట్‌జీపీటీని ఉపయోగించే రాసే రచనలకు ప్రతిష్టాత్మక అవార్డులను అందిస్తారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మరి ఈ అంశంపై జపాన్ ప్రభుత్వంతో పాటు కుడాన్ ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

## టెక్సాస్, ఫెడరల్ ప్రభుత్వాల మధ్య తీవ్రమవుతున్న సరిహద్దు గొడవ



**టెక్సాస్:** సరిహద్దు భద్రతపై అమెరికాలోని టెక్సాస్ రాష్ట్ర ప్రభుత్వానికి అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి మధ్య వివాదం తీవ్రమవుతోంది. అక్రమ వలసలకు మూలంగా మారిన షెల్బీ పార్కులోకి ఎవరినీ అనుమతించేది లేదని టెక్సాస్ ప్రభుత్వం తేల్చి చెబుతుంటే సరిహద్దు ఏజెంట్లను అనుమతించాల్సిందేనని ఫెడరల్ ప్రభుత్వం పట్టుబడుతోంది. జో బైడెన్ ప్రభుత్వం సరిహద్దు భద్రతలో వైఫల్యం చెందిందని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబ్బాట్ ఆరోపించారు. దేశ దక్షిణ సరిహద్దు నుంచి అక్రమ వలసలను అరికట్టేందుకు టెక్సాస్ స్టేట్ నేషనల్ గార్డ్, ఇతర బలగాలను మోహరించినట్లు ఆయన చెప్పారు. షెల్బీ పార్కును టెక్సాస్ ప్రభుత్వం ఇటీవలే తమ ఆధీనంలోకి తీసుకుంది. రియో గ్రాండేలో ఉన్న ఈ పార్కులోకి ఎవరినీ అనుమతించేంది లేదంటూ ఫెడరల్ ప్రభుత్వ ఆదేశాలను కూడా టెక్సాస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ వివాదం కారణంగా స్టాండ్ విత్ టెక్సాస్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌గా మారింది.

## శతాబ్దాల నాటి పాత స్నేహం మనది...



ఇటీవల లక్షద్వీప్ టూరిజం విషయంలో మాల్దీవుల నేతలు భారత్ పై ఎలాంటి విద్వేషం వెళ్లగక్కారో అందరూ చూశారు. మాల్దీవుల ఎంపీలు బాహాటంగా నోరు పారేసుకోగా, అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు కూడా చైనాకు బాగా దగ్గరయ్యే ప్రయత్నం చేసి పరోక్షంగా భారత్ పై అక్కసు ప్రదర్శించాడు. ఇవాళ భారత గణతంత్ర దినోత్సవం. ఈ నేపథ్యంలో, మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు స్వరం మార్చారు. భారత్ పట్ల మైత్రీ గీతం ఆలపించే ప్రయత్నం చేశారు. "మనది శతాబ్దాల నాటి పాత స్నేహం" అంటూ భారత్ కు రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. లోతైన చుట్టరికంతో పాటు పరస్పర గౌరవం ప్రాతిపదికన మాల్దీవులు-భారత్ స్నేహం విరాజిల్లుతోంది అంటూ ఓ ప్రకటనలో తెలిపారు. ఇకపై కూడా భారత్, ఆ దేశ ప్రజలు శాంతి, అభివృద్ధి, శ్రేయస్సు దిశగా తమ పయనాన్ని కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. "భారత 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అధ్యక్షుడు మహ్మద్ ముయిజ్జు మాల్దీవుల తరఫున, మాల్దీవుల ప్రజల తరఫున భారత రాష్ట్రపతికి, ప్రధానికి శుభాకాంక్షలు తెలుపుతూ వేర్వేరు సందేశాలు పంపారు" అంటూ మాల్దీవుల అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది.

# ఓ రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా కోదండరాంను ఎలా ఆమోదించారు?

**దాసోజు శ్రవణ్‌ను ఎందుకు నామినేట్ చేయలేదని ప్రశ్న**
**రేవంత్ రెడ్డి ప్రభుత్వం నుంచి లెటర్ రాగానే ఆగమేగాల మీద ఆమోదమని విమర్శ**
**సర్పంచ్‌ల పదవీ కాలం పొడిగించాలని సూచన**
**బండి సంజయ్ నోటి నుంచి వచ్చిన మాటనే రేవంత్ రెడ్డి నోటి నుంచి వచ్చిందని వ్యాఖ్య**




ఓ రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కోదండరాంను ప్రస్తుత ప్రభుత్వం నామినేట్ చేస్తే గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఎలా ఆమోదించారు? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ భవన్‌లో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన గవర్నర్ పదవిలో ఉన్న తమిళిసై ఏ రకంగా వ్యవహరిస్తున్నారో ఈ రాష్ట్రమంతా చూస్తోందన్నారు. నాలుగు నెలల క్రితం నాటి కేసీఆర్ కేబినెట్ గవర్నర్ కోటా ఎమ్మెల్సీ కింద దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పేర్లను నామినేట్ చేస్తే గవర్నర్ తిరస్కరించారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు కోదండరాం, అమిర్ అలీఖాన్ పేర్లకు ఆమోదం తెలిపినట్లుగా వార్తలు వస్తున్నాయన్నారు. రాజకీయ సంబంధాలు ఉన్నాయనే కారణంతో దాసోజు శ్రవణ్, సత్యనారాయణల పేర్లను తిరస్కరించిన గవర్నర్... ఈ రోజు ఓ రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న కోదండరాంకు ఎలా ఆమోదం తెలిపారో చెప్పాలన్నారు. ఓ రాజకీయ పార్టీ అధ్యక్షుడిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నామినేట్ చేస్తే ఎలా ఆమోదించారని ప్రశ్నించారు. నాడు శ్రవణ్‌ను ఎందుకు ఆమోదించలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. దాసోజు శ్రవణ్ తెలంగాణ ఉద్యమం కోసం కొట్లాడారని, సత్యనారాయణ సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. అందుకే తాము వారిని నామినేట్ చేసినట్లు చెప్పారు.

**లెటర్ రాగానే ఆగమేగాల మీద ఆమోదం**

ప్రభుత్వం నుంచి లెటర్ రాగానే ఆగమేగాల మీద ఎలా సంతకం చేశారో గవర్నర్ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న శ్రవణ్, సామాజిక ఉద్యమంలో పాల్గొన్న సత్యనారాయణకు రాజకీయ నేపథ్యం అడ్డంకి అయితే ఎన్నికల్లో పోటీ చేసిన కోదండరాంను ఏ రకంగా ఆమోదించారో ప్రజలకు గవర్నర్ వివరించాలన్నారు. రాష్ట్ర ప్రజలు ఇచ్చే జీతంతో గవర్నర్ పని చేస్తున్నారని... రాజ్‌భవన్ నడుస్తోందనే విషయాన్ని గుర్తించాలన్నారు. గవర్నర్... సీఎం రేవంత్ రెడ్డికి బాధ్యులు కాదని, రాష్ట్ర ప్రజలకు బాధ్యులనే విషయం గుర్తెరగాలన్నారు. నాడు కనిపించిన రాజకీయ నేపథ్యానికి ఉన్న అభ్యంతరాలు నేడు ఎందుకు కనిపించడం లేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఫెవికాల్ బంధం మేరకు నిర్ణయం తీసుకున్నారా? అనే నిలదీశారు. ఈ నామినేషన్ల అంగీకారం కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కును తెలియజేస్తుందని విమర్శించారు


**సర్పంచుల పదవీకాలం పొడిగించాలి**

సర్పంచుల పదవీకాలం పొడిగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజల తరపున ఎన్నికైన సర్పంచుల పదవీకాలం పొడిగించాలి.. కానీ ప్రత్యేక ఇంఛార్జ్‌లను పెట్టవద్దన్నారు. ప్రజాపాలన అంటే ప్రజలతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు పాలన చేయాలి కానీ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక ఇంఛార్జ్‌లు కాదన్నారు. కరోనా సమయంలో రెండేళ్ల పాటు సర్పంచుల పరిపాలన సమయం పోయిందని, కాబట్టి పదవీ కాలాన్ని ఆరు నెలలు లేదా సంవత్సరం మేర పొడిగించాలన్నారు. లేదంటే కనీసం ఎన్నికలు నిర్వహించే వరకు వారి కాలాన్ని పొడిగించాలని సూచించారు.

**బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు**

ఎంత మంచి పదవిలో కూర్చుండబెట్టినప్పటికీ నీచ మానవులు తమ బుద్ధి మార్చుకోలేరని విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి అహంకారం, వెకిలి వ్యవహారం చూస్తుంటే వాళ్లు ఇంకా ప్రతిపక్షంలో ఉన్నామని అనుకుంటున్నట్లుగా ఉందన్నారు. ఇంకా మేమే అధికారంలో ఉన్నామనుకొని బీఆర్ఎస్‌పై విమర్శలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చేతనైతే ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలన్నారు. ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నాలు ఎన్ని చేసినా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ వెంట పడుతుందన్నారు. ప్రతి అంశంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు ప్రజలందరికీ కనిపిస్తోందన్నారు. ఆ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమని అర్థమవుతోందన్నారు. ఇటీవల బండి సంజయ్ కూడా కాంగ్రెస్, బీజేపీ కొట్లాడుకోవద్దు... బీఆర్ఎస్‌ను అంతం చేద్దామని పిలుపునిచ్చారని ఆరోపించారు. నిన్న గుంపు మేస్త్రి కూడా అదే మాట అన్నారన్నారు.

# చాలా సంతోషంగా ఉంది... రేవంత్ ప్రభుత్వంపై జానారెడ్డి ప్రశంసలు



**హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి సర్కార్ నెలరోజుల పాలను విజయవంతంగా పూర్తి చేసుకుని ముందుకు సాగుతోంది. ఈనెలరోజుల్లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అమలులోకి తీసుకువచ్చింది. అలాగే మిగిలిన ఐదు గ్యారెంటీలను వీలైనంత త్వరగా ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇదిలా ఉండగా... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెల రోజుల పాలనపై కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి ప్రశంసల జల్లు కురిపించారు.

శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. నెలరోజుల పాలన చూస్తుంటే.. సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం.. ప్రజా పాలన ఒరవడితో ముందుకు వెళుతోందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల మధ్యన ఉందన్న భావన కల్పిస్తుందన్నారు. ఇదే ఒరవడిని కొనసాగించాలని.. మేధావులు, ప్రజాసంఘాల, పార్టీల సలహాలు.. సూచనలు తీసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. రేవంత్ ప్రభుత్వం.. గత పరిస్థితులను వివరిస్తూ, సమస్యలు అధిగమించే ప్రయత్నం చేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు రాత్రింబవళ్ళు ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు.

**ఆనాడే చెప్పా.. అదే నిజమైంది..**

"ఈ ప్రజాపాలనలో నా వంతు పాత్ర నిర్వహిస్తాను. గతంలో నేను నాయకత్వం వహించినప్పటికీ.. ఇప్పుడు పార్టీ కార్యకర్తగా పనిచేస్తాను. నా పనితీరు ప్రతీకార్యకర్తకు ఆదర్శంగా ఉండేలా పనిచేస్తా. నా అనుభాన్ని, సలహాలను ప్రభుత్వానికి, ప్రజలకు ఇవ్వడానికి నేను ఎప్పుడూ సిద్ధమే. బీఆర్ఎస్ ప్రభుత్వంపై నేను పదేళ్ల కింద చెప్పినవే ఇప్పుడు నిజమయ్యాయి. అప్పులు, హామీలు, సంస్కారం, ప్రజాస్వామ్యం, పతకాలపై గత ప్రభుత్వాన్ని.. నేను అనాడే హెచ్చరించాను. అప్పులు, విద్యుత్ కొనుగోళ్ళు భవిష్యత్‌కు ప్రమాదమని నేను చెప్పింది నేడు నిజమైంది" అని అన్నారు.

**సోనియమ్మకు కానుకగా ఇద్దాం...**

కాంగ్రెస్ ప్రభుత్వంలో రిపబ్లిక్ డే వేడుకలు జరుపుకుంటున్నందుకు సంతోషంగా ఉందన్నాను. కాంగ్రెస్‌ను గెలిపించి.. ప్రజలు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ రుణం తీసుకున్నారన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించడానికి ప్రతి కార్యకర్త చేసిన కృషి అద్వితీయమని కొనియాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలిచేలా.. ఇదే స్ఫూర్తితో పనిచేయాలన్నారు. అత్యధిక స్థానాలు గెలిచి సోనియా గాంధీకి కానుకగా ఇద్దామన్నారు. ప్రజలందరికీ జానారెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంక్షేమంలో సరికొత్త అధ్యాయం

-మొదటి పేజి తరువాయి

ఎన్నికల్లో తీర్పు ద్వారా నియంతృత్వ ధోరణికి ప్రజలు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అహంకారం, నియంతృత్వం చెల్లవని విస్పష్టమైన తీర్పు ఇచ్చారు.

**విధ్వంసానికి గురైన వ్యవస్థల్ని పునర్నిర్మించుకుందాం..**

విధ్వంసానికి గురైన వ్యవస్థలను పునర్నిర్మించుకుందాం. రాజ్యాంగ స్ఫూర్తితో పరిపాలిస్తేనే పేదవాడికి అభివృద్ధి ఫలాలు అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ప్రజాస్వామ్యానికి శోభనివ్వవు. అన్ని వర్గాల ఆకాంక్షల మేరకు కొత్త ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రజల ముఖాల్లో ఆనందం చూడాలన్నదే లక్ష్యం. ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణ మొదలైంది. మహాలక్ష్మి కింద మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మిగతా గ్యారంటీలనూ అమలు చేస్తాం. గాడితప్పిన వ్యవస్థలను సరిదిద్దుకుంటూ ముందెకెళుతున్నాం. అభివృద్ధి విషయంలో ప్రపంచంతో పోటీ పడేలా ప్రణాళికలు రచిస్తున్నాం.



పదేళ్ల పాలనలో రాజ్యాంగ విలువలు, రాజ్యాంగబద్ధ సంస్థలు, వ్యవస్థలు ఈ ప్రజా ప్రభుత్వంలో ఇప్పుడిప్పుడే మళ్లీ పునర్ నిర్మించుకుంటున్నాం. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల్లో రాజ్యాంగబద్ధమైన విలువలు, విధానాలు, పద్ధతులను పునరుద్ధరణ చేసుకుంటున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ఏ ప్రభుత్వమైనా రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్య, సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ఎప్పుడూ ప్రజాస్వామ్యానికి శోభనివ్వవు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ స్పృహతో పని మొదలు పెట్టింది. సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు దక్కాలన్న లక్ష్యంతో పని చేస్తోంది. గత ప్రభుత్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది'.

గత ప్రభుత్వ అసమర్థ విధానాలతో ఆర్థికస్థితి దిగజారింది. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తున్నాం. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా నిలిచిన యువతకు గత ప్రభుత్వం అన్యాయం చేసింది. వంద రోజుల్లో అన్ని గ్యారంటీలను అమలు చేస్తాం. ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రజా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

**సైనికుల గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్ తమిళిసై**

పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన గవర్నర్ తమిళిసై. ?జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, అధికారులు

**సంక్షేమంలో సరికొత్త అధ్యాయం..**

సంక్షేమంలో సరికొత్త అధ్యాయం లిఖించేలా కొత్త ప్రభుత్వ పాలన ఉంటుంది. యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి పెడతాం. టీఎస్‌పీఎస్‌సీ ప్రక్షాళన పూర్తి కాగానే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపడతాం. దీనిపై ఎలాంటి అపోహలకూ యువత లోనుకావొద్దు" అని గవర్నర్ తమిళిసై ప్రసంగించారు. దావోస్ సదస్సులో రూ.40 వేల కోట్ల ఒప్పందాలు కుదిరాయన్నారు. ఇందుకు సీఎం, ఆయన బృందాన్ని అభినందిస్తున్నట్టు తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించాలి



-మొదటి పేజి తరువాయి

హామీల సాధన కోసం ఇప్పడికే ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని ఆయన పేర్కొన్నారు. నాడైనా నేడైనా తెలంగాణ హక్కులకు భంగం వాటిల్లే సందర్భాల్లో అడ్డుకుని కాపాడలవలసిన బాధ్యత మరోసారి బీఆర్ఎస్ ఎంపీలదేనన్నారు. కాగా, కేసీఆర్‌కు ఇటీవల తుంటి మార్పిడి శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలిసిందే. శస్త్రచికిత్స అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసంలో కొన్ని రోజులు విశ్రాంతి తీసుకున్న ఆయన ప్రస్తుతం పార్టీ కార్యక్రమాలపై దృష్టి పెట్టారు.. సర్జరీ అనంతరం నేడు తొలిసారిగా పార్టీ నేతలతో సమావేశమయ్యారు. లోక్ సభ ఎన్నికల్లో అధిక స్థానాల్లో విజయం సాధించేలా బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. శాసనసభ ఎన్నికల్లో ఎదురైన ప్రతికూల ఫలితాలను అన్ని కోణాల్లో పోస్ట్‌మార్టం చేసిన బీఆర్ఎస్.. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల ప్రణాళికపై దృష్టి సారించింది. లోక్‌సభ ఎన్నికలను కాంగ్రెస్, బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో మెజారిటీ సీట్లను కైవసం చేసుకోవడం ద్వారా రెండు జాతీయ పార్టీలపై పైచేయి సాధించాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ వైపు ఎన్ని కల సన్నద్ధతను వేగవంతం చేస్తూనే, మరోవైపు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపైనా దృష్టి సారించారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు దర్యాప్తుపై కీలక పరిణామం.. సీబీఐ కౌంటర్



**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై దర్యాప్తునకు సీబీఐ కౌంటర్ దాఖలు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలోని అక్రమాలపై దర్యాప్తునకు సిద్ధంగా ఉన్నామని సీబీఐ కీలక వ్యాఖ్యలు చేసింది. హైకోర్టుగానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ ఆదేశిస్తే దర్యాప్తు చేస్తామని సీబీఐ కౌంటర్‌లో పేర్కొంది. దర్యాప్తునకు అవసరమైన వనరులు, సౌకర్యాలు ప్రభుత్వం కల్పించాలన్న సీబీఐ అధికారులు.. అదనపు ఎస్పీ, ముగ్గురు డీఎస్పీలు, ఆరుగురు ఇన్స్‌పెక్టర్లు,4 ఎస్సైలతో పాటు సిబ్బంది కావాలని కోరారు. దీనిపై ఫిబ్రవరి 2న మరోసారి హైకోర్టు విచారణ చేయనుంది.

## తెలంగాణ నుంచే బీజేపీ ఎన్నికల శంఖారావం



-మొదటి పేజి తరువాయి

విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశనం చేయనున్నారు. అమిత్ షా ఎల్లుండి మధ్యాహ్నం 1.05 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. తెలంగాణ బీజేపీ నాయకులు ఆయనకు స్వాగతం పలుకుతారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నేరుగా మహబూబ్ నగర్‌లో నిర్వహించనున్న పార్టీ క్లస్టర్ సమావేశానికి హాజరవుతారు. లోక్ సభ ఎన్నికల్లో పార్టీ గెలుపుపై శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు రానున్న అమిత్ షా.. 1.10కి బేగంపేట నుంచి మహబూబ్‌నగర్ బయలుదేరానున్నారు. మధ్యాహ్నం 1.50కి మహబూబ్ నగర్ సుదర్శన్ ఫంక్షన్ హాలులో జరగనున్న క్లస్టర్ మీటింగ్‌లో షా పాల్గొననున్నారు. అనంతరం 2.55 గంటలకు మహబూబ్‌నగర్ నుంచి కరీంనగర్ బయలుదేరతారు.

అక్కడ సమావేశం పూర్తయ్యాక... హెలికాప్టర్‌లో సాయంత్రం 3.55 గంటలకు కరీంనగర్ వెళతారు. కార్యకర్తల సమావేశంలో పాల్గొని... అటు నుంచి హైదరాబాద్ బయలుదేరుతారు. సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో పార్టీ నిర్వహించే మేధావుల సమావేశానికి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ సమావేశంలో పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచాల్సిన అంశాలపై సలహాలు, సూచనలను స్వీకరిస్తారు. ఈ సమావేశం అనంతరం రాత్రి 7.45 గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి పయనమవుతారు. ఆయన తెలంగాణలో దాదాపు 7 గంటల పాటు వుంటారు.

## ఇటు.. రాజ్‌భవన్‌లో 'ఎట్ హెూం'.. అటు మాటల యుద్ధం..!

-మొదటి పేజి తరువాయి

మాత్రం కొందరు కీలక నేతలు హాజరయ్యారు.

**మాటల యుద్ధం..**

కాగా.. రాష్ట్రవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నాంపల్లి పబ్లిక్? గార్డెన్స్‌లో తమిళిసై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే తెలంగాణ సాధించుకున్నామని గవర్నర్ గుర్తుచేశారు. ఇటు ఎట్ హెూం కార్యక్రమం జరుగుతుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గవర్నర్ వ్యవస్థ రద్దు చేయాలి. గవర్నర్ బీజేపీ ప్రతినిధిలాగా మాట్లాడుతున్నారు. గణతంత్ర దినోత్సవ వేదికపై రాజకీయాలు మాట్లాడటం బాధాకరం. గవర్నర్ వ్యాఖ్యలు ఖండిస్తున్నాం' అని కడియం శ్రీహరి చెప్పుకొచ్చారు.

## టీఎస్పీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ (టీఎస్పీఎస్సీ) చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి శుక్రవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రిపబ్లిక్ వేడుకల్లో భాగంగా టీఎస్పీఎస్సీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మహేందర్‌రెడ్డిని సభ్యులుగా మరో నలుగురిని ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నియామకాలకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వెంటనే ఆమోదం తెలపడంతో చైర్మన్, సభ్యుల బాధ్యతల స్వీకరణకు లైన్ క్లియరైంది. టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి నిరుద్యోగులకు న్యాయం చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా టీఎస్పీఎస్సీకి కొత్త చైర్మన్, సభ్యులను ప్రభుత్వం త్వరితగతిన నియమించింది.

## సంపాదకీయం

# శతాబ్దికి అభివృద్ధి భారత్

భారత్ స్వాతంత్ర్యం సాధించి 2047 నాటికి నూరు సంవత్సరాలు అవుతుంది. స్వాతంత్ర్యానంతరం మన దేశం ఎన్నో రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించినా ఇంకా అనేక రంగాలలో దిగుమతులపై ఆధారపడవలసి వస్తోంది. మన కంటే ఏడాది తర్వాత విముక్తి పొందిన చైనా ఆర్థిక, వాణిజ్య రంగాలలో ఎంతో పురోగతి సాధించి రాజకీయంగా కూడా అమెరికా వంటి అగ్రదేశంతో పోటీపడుతూ ప్రాబల్యాన్ని విస్తరించుకుంటున్నది. మన పాలకులు కూడా చైనాను అనతి కాలంలో అధిగమిస్తామని అంటున్నారు గానీ తయారీ రంగంలో దిగుమతులపై ఆధారపడకుండా స్వావలంబన సాధనకు చేస్తున్న ప్రయత్నాలు ఇంకా సఫలీకృతం కాలేదు. భారత్‌లో తయారీ అనే ఆకర్షణీయమైన నినాదం ఇస్తున్నా ఆశించిన పురోగతిలేదు. ఇప్పటికీ చైనా తదితర దేశాల నుండి ఎలెక్ట్రిక్, ఎలక్ట్రానిక్, యంత్రాలు, మందులు, ఔషధాల తయారీలో వాడే పరికరాలను, పదార్థాలను దిగుమతి చేసుకుంటూనే వున్నాము. జనవరి 26న మనం 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఈ పూర్వరంగంలో 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మలచాలనే సంకల్పాన్ని ఏలికలు వ్యక్తం చేశారు. సమున్నత లక్ష్యం అభినందనీయమే. అయితే అందుకు ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా వాణిజ్యం, సేద్యం, శాస్త్ర సాంకేతిక రంగాలలో అద్భుత ప్రగతిని సాధించవలసి ఉన్నది. మన ప్రభుత్వాలు, పాలకులకు దార్శనిక దృక్పథంతో ఆర్థిక, సామాజిక అభివృద్ధి, పర్యావరణ సుస్థిరత, సమ్మిళిత సుపరిపాలన అందించడం ఎంతో ముఖ్యం. దేశ ప్రజలకు ముఖ్యంగా మహిళలు, బాలబాలికలకు సరైన పోషకాహారం, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్యను అందించడం, నమ్మకమైన ఆరోగ్య సంరక్షణను కల్పించాల్సి ఉంది. పేదలు, మహిళలు, యువత, రైతులే పేద కులాలని, వారి అభ్యున్నతే లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోడీ తరచూ వక్కాణిస్తుంటారు. అయితే వీరు గౌరవప్రదంగా జీవించగలిగే పరిస్థితులు ఉన్నాయా అనేదే ప్రశ్న. తన పదేళ్ల పాలనలో దేశంలో 25 కోట్ల మంది దారిద్ర్యరేఖను అధిగమించి మెరుగైన జీవితాలు గడుతున్నారని ప్రధాని మోడీ ప్రకటించారు. నీతిఆయోగ్ కూడా 24.82 కోట్ల మంది ప్రజలు దుర్భర జీవితాల నుండి మెరుగైన జీవిత ప్రమాణాలను సాధించినట్లు నీతిఆయోగ్ కూడా ధ్రువీకరించింది. జాతీయ బహువిధ దారిద్ర్య సూచిక, ఎన్ఎంపిఐ ఆధారంగా ఈ గణన జరిగింది. యుయుఎన్‌డిపి దారిద్ర్య గణనలో ప్రజారోగ్యం, పౌష్ఠికాహారం, శిశుమరణాలు, విద్య, పాఠశాల ఎన్నేళ్ళు చదివారు, హాజరు ఎలా వున్నది? వంటగ్యాస్, పారిశుద్ధ్యం, మంచినీరు, గృహవసతి, ఆస్తుల వంటి జీవన ప్రమాణాల ఆధారంగా వారు దారిద్ర్య రేఖను దాటారా లేదా అని నిర్ధారిస్తారు. నీతిఆయోగ్ బహుముఖ దారిద్ర్య సూచికల ఎన్ఎంపిఐ మేరకు తల్లుల ఆరోగ్యం, వారికి బ్యాంకు ఖాతాలున్నాయా లేదా అనే మరో రెండు అంశాలను చేర్చి, 12 అంశాల ప్రాతిపదికగా దారిద్ర్యాన్ని గణిస్తారు. సంప్రదాయకంగా గృహస్థుల ఆదాయం, వినియోగం ప్రాతిపదికగా జరిగే దారిద్ర్య గణన కంటే ఎన్ఎంపిఐ పద్ధతి మెరుగైనదని నీతిఆయోగ్ భావిస్తున్నది. ఆదాయం, వినియోగం ప్రాతిపదిక కంటే ఈ 12 సూచికల ఆధారంగా దారిద్ర్యాన్ని మదింపు పద్ధతి అనేది విస్తృత ప్రజా బాహళ్యపు స్థితిగతులను మెరుగుపరచగలిగితే అదే పద్ధతి మేలనే అభిప్రాయాలున్నాయి. ఇది ప్రధానంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి చేసే ఖర్చు లేదా పెట్టుబడిపై ఆధారపడి వుంటుంది. అయితే కుటుంబాల ఆదాయం ఎంత అనేదీ ముఖ్యమైనదే. మరుగుదొడ్ల వంటి పారిశుద్ధ్య సౌకర్యాలు, పిల్లలు పాఠశాలలకు వెళ్ళడం, ఆ కుటుంబాలకు బ్యాంకు ఖాతా ఉండటమూ ముఖ్యమే. నాణ్యమైన విద్యాసౌకర్యాలు లేకుంటే పిల్లలను పాఠశాలలకు పంపడం వల్ల ఆశించిన లక్ష్యం నెరవేరదు. నాణ్యత లేని విద్యా వ్యవస్థ నిరుద్యోగుల సంఖ్య పెంచుతుందే తప్ప ప్రయోజనం లేదు. అల్పాదాయ వర్గాలకు బతుకే కష్టమైనప్పుడు పొదుపు చేయగల మిగులు ఆదాయం లేకుండా బ్యాంకు ఖాతాలు ఉన్నా ఉపయోగం లేదు. కాగా విద్య, ఆరోగ్యం, వంటగ్యాస్ వంటి సౌకర్యాల కల్పన ద్వారా అమలు చేసే అభివృద్ధి నమూనా వల్ల ప్రజల ఆదాయాలు, జీవన నాణ్యత మెరుగుపడుతుందా అనేది మరో అంశం. ప్రజల ఆదాయ స్థాయిలను బట్టి దారిద్ర్య స్థాయిని లెక్కించే పద్ధతి బదులు దారిద్ర్యరేఖను అధిగమించిన వారి సంఖ్యను ఎక్కువ చేసి చూపడానికే ప్రభుత్వమే ఎన్ఎంపిఐ పద్ధతిని తీసుకొచ్చిందనే విమర్శలు గమనార్హం. కుటుంబాలకు దారిద్ర్యరేఖను అధిగమించడానికి అవసరమైన ఆదాయమూ, దేశంలో తీవ్రంగా ఉన్న నిరుద్యోగ సమస్య తీరినపుడే, కార్మికులు, ఉద్యోగుల నిజ వేతన స్థాయిలను పరిగణనలోకి తీసుకుని ప్రజల సాధకబాధకాలను పరిష్కరించినపుడే, ప్రజల ఆర్థిక, సామాజిక, బౌద్ధిక స్థాయిలు మెరుగైనపుడే, జీవన నాణ్యతలు మెరుగుపడినపుడే, అంతర్జాతీయ స్థాయిలో మన యువత పోటీలో నిలిచి అందరికన్నా మిన్నగా ప్రతిభా సామర్థ్యాలను ప్రదర్శించినపుడే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగగలుగుతుంది. ప్రజల నిజ ఆదాయాలు పెరిగినపుడే అది సాధ్యం. భారత్‌లో ఇప్పటికీ దారిద్ర్యరేఖకు దిగువన దుర్భర జీవితం గడుపుతున్న వారి సంఖ్య 16 కోట్ల వరకు ఉన్నట్లు ప్రపంచ బ్యాంకు అంచనా. 2017 నాటికి దేశంలో తలసరి ఆదాయం 2.15 డాలర్లుగా ఉన్నవారి కొనుగోలు శక్తి ప్రాతిపదికగా తీసుకుని ప్రపంచ బ్యాంకు ఈ నిర్ధారణకు వచ్చింది. వీరంతా ఆదాయ, వినియోగాలను బట్టి గాని లేదా ఎన్ఎంపిఐ ప్రాతిపదికగా ఏతీరున లెక్కించినా దారిద్ర్యం నుండి బయటపడినప్పుడే భారత్‌లో రామరాజ్యం వచ్చిందనుకోవడానికి ఆస్కారం ఉంటుంది. ఈ పేదల్లో అత్యధికులు పల్లెల్లో ఉంటూ సేద్యం, వ్యవసాయేతర పనుల ద్వారా కుటుంబ పోషణ చేసుకుంటున్నారు. అధికారం నెరపిన యుపిఎ, ఎన్‌డిఎ ప్రభుత్వాల హయాంలో ఈ పేదల స్థితిగతులు మెరుగుపడ్డాయా అని పరిశీలించాల్సి వుంది. 2004 నుండి 2009 వరకు దేశాన్ని ఏలిన యుపిఎ 1 ప్రభుత్వ హయాంలో కూలీ ఏటా 0.2 % పెరగ్గా, వ్యవసాయేతర వేతనాలు 0.9% తగ్గినట్లు ఆర్థిక నిపుణుల అంచనా. కాగా యుపిఎ 2 ప్రభుత్వం అధికారంలో ఉన్న 2009- 14 కాలంలో వ్యవసాయ వేతనాలు 8.6 %, వ్యవసాయేతర వేతనాలు 6.9% పెరిగినట్లు అధ్యయనాల్లో వెల్లడైంది. నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారానికి వచ్చిన ఎన్‌డిఎ 1 కాలంలో 2014 19 మధ్య ఏటా వ్యవసాయేతర వేతనాలు 3% తగ్గినట్లు తేలింది. ఎన్‌డిఎ 2 హయాంలో 2019- 24 మధ్య సేద్యపురంగ నిజ వేతనాలు 0.6%, గ్రామీణ వ్యవసాయేతర వేతనాలు కరోనా మహమ్మారి ప్రబలిన కారణంగా 1.4 శాతం తగ్గినట్లు వెల్లడైంది. మన దేశంలో 1951 నాటికి దాదాపు 70% మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవించేవారు. 2011 నాటికి వ్యవసాయంపై ఆధారపడి జీవించే వారి సంఖ్య 55 శాతానికి తగ్గినట్లు గణాంకాలు ఘోషిస్తున్నాయి. అయితే సేద్యంపై ఆధారపడి బతికే వారి సంఖ్య 2019 నాటికి 42.5 శాతానికి తగ్గడం గమనార్హం. అయితే 2019- 20లలో దేశంలో కరోనా మహమ్మారి ప్రబలి లాక్‌డౌన్లు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థల మూసివేత వల్ల నగరాలు, పట్టణాలలో పని చేస్తున్న లక్షలాది మంది వలస కార్మికులు బతికే దారి కానక మండుటెండల్లో కాలి నడకన పల్లెబాట పట్టారు. ఆ సంక్లిష్ట సమయంలో వారికి పని కల్పించి పొట్ట పోసుకోవడానికి ఆస్కారమిచ్చి నీడ కల్పించింది వ్యవసాయ రంగమే. ఈ సంవత్సరాలలో మళ్లీ సేద్యపు రంగంపై ఆధారపడి జీవించే వారి సంఖ్య 2019లో 45.6 శాతానికి, 2020లో 46.5 శాతానికి పెరిగింది. 2021లో వారి సంఖ్య 45.5 శాతానికి తగ్గింది. ఎన్‌డిఎ 2 హయాంలో పల్లెల్లో కూలీల లభ్యత పెరిగినందున నిజ వేతనాలు తగ్గాయని అంచనా. యుపిఎ ప్రభుత్వ పదేళ్ల పాలనలో నిరుద్యోగిత రేటు 8.4%, ప్రధాని నరేంద్ర మోడీ పదేళ్ల పాలనలో 7.9 శాతం ఉన్నట్లు అంతర్జాతీయ కార్మిక సంస్థ గణాంకాలను బట్టి తెలుస్తోంది.

# సమ ప్రాతినిధ్యమే.. రిపబ్లిక్ స్ఫూర్తి!



మనుషులందరూ సమానమే అనే భావనను మొదటిసారిగా చట్టబద్ధం చేసిన ఘటనే భారత రిపబ్లిక్ అవతరణ. కానీ దశాబ్దాల పాటు స్వేచ్ఛ స్వాతంత్ర్యం, సమాన హక్కులు అనేవి వక్రీకరణలకు గురయ్యాయి.సామాజిక వర్గాలు, నియోజక వర్గాల ప్రాతినిధ్యం, భాగస్వామ్యం, జనాభా దామాషా వాటాకు విరుద్ధంగా ప్రాథమిక హక్కులు దుర్వినియోగం అయ్యాయి. జనవరి 26 కేవలం ఒక వాక్యం కాదు. వందల యేళ్ళ రాజ్యాల చరిత్ర పరిణామం. భారత రాజ్యాంగం ఈ సమాజ పరిణామ చరిత్రకు ప్రతిబింబం. ఇది న్యాయ శాస్త్ర పరిభాషలో విస్తారంగా, సమగ్రంగా అనేక రంగాలను, అంశాలను, విభాగాలను స్పష్టంగా పొందుపరచిన పవిత్ర గ్రంథం. ప్రతి మనిషికి ఒకే ఓటు, ఒకే విలువ, ప్రాథమిక హక్కులు, ప్రజాస్వామిక హక్కులు, సమాన అవకాశాలు, సమాన అవకాశాలు అందుకోవడానికి.. స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవంతో జీవించడానికి, సామాజిక న్యాయం ద్వారా, సామాజిక మార్పు సాధిస్తూ, శాంతియుతంగా సమాజం ముందుకు సాగడానికి అనేక లక్ష్యాలను భారత రాజ్యాంగంలో పొందుపరచడమైనది. మనుషులందరూ సమానమే అని చెప్పిన బుద్ధుడి దాకా జనపదాలు, గణతెగల, తండా వ్యవస్థలు కొనసాగుతూ వచ్చాయి. వందల ఏళ్ళ చారిత్రక పరిణామ క్రమంలో వలసవాద పాలన నుండి, రాజరికాల, సంస్థానాల పాలన నుండి, ఆహార సేకరణ, గుంపు జీవితం, వేట, సంచార, అర్ధ సంచార, గణతెగల, జనపదాల, వ్యవసాయ, భూస్వామ్య సమాజాల నుండి, సంస్కృతి నుండి రాజరికాలు ఏర్పడ్డాయి. వంశపారంపర్య పరిపాలన, రాజవంశాలు ఏర్పడుతూ వచ్చాయి. ఆ తర్వాత రాజ్యాల విస్తరణలో గణతెగలు, జనపదాలు, అంతర్భాగమయ్యాయి. సామ్రాజ్యాల విస్తరణలో రాజ్యాలు సామంత రాజ్యాలయ్యాయి. తిరిగి విచ్ఛిన్నమవుతూ ఎక్కడికక్కడ రాజ్యాలు ఏర్పడ్డాయి. కాలక్రమంలో అశోకుడు తర్వాత అక్బర్, ఔరంగజేబు కాలానికి దేశమంతా ఒకే పరిపాలన కిందికి వచ్చింది. అలాగే కుల వ్యవస్థ పునాదిగా, గ్రామీణ స్వయం పోషక, ఆర్థిక, సామాజిక అంతస్థుల, అంతరాల వ్యవస్థ కొనసాగుతూ వచ్చింది.

నూతన వైజ్ఞానిక ఆవిష్కరణలతో, పారిశ్రామిక విప్లవంతో, విదేశాల దండయాత్రలతో నూతన పరిణామాలు, నూతన వ్యవస్థలు, వలస పాలనలు మొదలయ్యాయి. యూరప్ వలసవాదాల మధ్య యుద్ధంలో చివరకు ఇంగ్లాండ్‌లోని ఈస్ట్ ఇండియా కంపెనీ విజయం సాధించింది. మొఘల్ సామ్రాజ్యం, ఇతర ప్రాంతాలు, క్రమంగా ఈస్ట్ ఇండియా పాలనలోకి రావడం జరిగింది. 1857 ప్రథమ భారత స్వాతంత్ర పోరాటం, తిరుగుబాటు తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీ నుండి భారత పాలనా వ్యవస్థను ఇంగ్లాండు ప్రభుత్వం తమ అధీనంలోకి తెచ్చుకుంది. ఎప్పటికప్పుడు కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టింది. ఆధునిక పారిశ్రామిక, ఆధునిక సమాజ వ్యవస్థ నిర్మాణానికి, పరిపాలనకు, ఆధునిక పద్ధతి విద్య అవసరమైంది. ఆ విద్యలో, ఉద్యోగాల్లో తమకు కూడా అవకాశం ఇవ్వాలని, శూద్రులు, అతి శూద్రులు కోరుతూ వచ్చారు. అలా మహాత్మా జ్యోతిబా పూలే, నారాయణ గురు వంటి వాళ్లెందరో స్వయంగా పాఠశాలలను స్థాపించారు. సంఘ సంస్కరణలను చేపట్టారు. అసమానతలకు, వివక్షకు వ్యతిరేకంగా, కుల వ్యవస్థ విధించిన కులాలవారీ అంతరాల వ్యవస్థకు, వివక్షకు పరిమితులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ వచ్చారు. వారినే సంఘ సంస్కర్తలు అని పిలుస్తున్నాము. ఇలా మానవ సమాజాల సంబంధాల నుండి భారతదేశం అనేక ఉద్యమాల ద్వారా స్వాతంత్ర్యం పొందింది. స్వాతంత్ర్యానంతరం తనదైన ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణానికి తనదైన రాజ్యాంగాన్ని, తనకు తాను రచించుకుని సమర్పించుకుంది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి 565 సంస్థానాలు, కొన్ని రాజ్యాలు, బ్రిటీషు, ఫ్రెంచ్ పాలనా ప్రాంతాలు కొనసాగుతూ వచ్చాయి. భారత రాజ్యాంగ నిర్మాణం పూర్తయే లోపుగా వీటిని ప్రస్తుత భారతదేశంగా ఒక్కటిగా కలపడానికి కృషి జరిగింది. తద్వారా కేంద్రం, రాష్ట్రాలు అనే వ్యవస్థలు అధికారాల పంపిణీ జరిగింది. కానీ ఆధునిక విద్య అందరికీ అందించకపోవడం వల్ల అసమానతలు పెరుగుతూ వచ్చాయి. పెరుగుతూనే ఉన్నాయి. ఆధునిక విద్య ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం వల్ల ఆయా కుల వృత్తుల్లో ఉన్నవారు వాటిని అందుకోలేక వెనకబడిపోయారు. ఒకప్పుడు ఆ కులవృత్తులు దేశానికి సంపద సృష్టిలో మూలాధారం. కానీ, క్రమంగా ఆ వృత్తులు కోల్పోయి, గిట్టుబాటు కాక, ఆధునిక వ్యవస్థలో తమంత తాముగా ఆయా రంగాల్లో కార్మికులుగా మారాల్సి వచ్చింది. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమాన హక్కులు అనేవి వక్రీకరణలకు గురయ్యాయి. ఇతరుల అవకాశాలను తాము ఆక్రమించడానికి ప్రాథమిక హక్కులను ఆశ్రయిస్తూ, ఉద్యమిస్తూ, కేసులు వేస్తూ వచ్చారు. సామాజిక వర్గాల ప్రాతినిధ్యం, నియోజకవర్గాల ప్రాతినిధ్యం, భాగస్వామ్యం, జనాభాదామాషా వాటాకు విరుద్ధంగా ప్రాథమిక హక్కులు దుర్వినియోగం చేయబడ్డాయి. అలా 70 శాతం పైగా గల దేశ జనాభాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఎప్పటికప్పుడు అవకాశాలు భాగస్వామ్యం, ప్రాతినిధ్యం నిరాకరిస్తూ, వనరులపై ఉపాధి, ఉద్యోగ, వైజ్ఞానిక పరిపాలన, రాజకీయ రంగాల్లో వెనక్కి నెట్టివేస్తూ వచ్చారు. నిజానికి రిజర్వేషన్‌లు, రక్షణలు అనే పదాలు సరైన అర్థాన్ని ఇవ్వవు. ప్రాతినిధ్యం అనే పదమే సరైనది. అలా ఆయా సామాజిక వర్గాల, ప్రాంతాల సమ ప్రాతినిధ్యం ఉన్నప్పుడే అందరికి స్వాతంత్ర్య ఫలాలు అందుతాయి. అందుకు ప్రజలు రాజ్యాంగం చేబూని ఉద్యమించడం అవసరం. జనవరి 26 నుండి స్ఫూర్తి పొందాల్సింది ఇదే.

# జాతి ఐక్యతకు దోహదకారి హిందీ

భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏక తాటిపై నడిపి, హిందీ భాష ఆనాడు దోహద పడిందనే భావనతో గాంధీజీ స్ఫూర్తితో, 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని జాతీయ భాషగా గుర్తిస్తూ పొందు పరిచారు. ఈ నిర్ణయాన్ని 1950 జనవరి 26 న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ఆమోదించింది. అలా ప్రతి ఏటా నుండి సెప్టెంబర్ 14వ తేదీని "హిందీ దివస్" (రాష్ట్ర భాషా దినోత్సవం) గా, జనవరి 26ను "అధికార భాషగా స్వీకరించిన దినం"గా గుర్తించడం జరుగు తున్నది. ప్రశంసలు పొందిన భారతీయ పండితుడు, చరిత్రకారుడు, వేదాంత వేత్త, సాహితీ వేత్త, హిందీ పండితుడు, సర్వోదయ కార్యకర్త, గాంధేయ వాది, పాత్రికేయుడు, రాజకీయ నాయకుడు, సంస్కృత భాషపై సాధికారికత కలిగిన, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన బీయాహార్ రాజేంద్ర సింహా, 1949 సెప్టెంబర్ 14 న తన 50 వ పుట్టిన రోజున, హిందీని అధికారిక భాషగా స్వీకరించిన తరువాత వారి ప్రయత్నాలు ఫలించాయి. ఈ మేరకు హిందీకి అనుకూలంగా బియాహార్ రాజేంద్ర సింహాతో పాటు హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కలేల్కర్, మైథిలి శరణ్ గుప్త్, సేథ్ గోవింద్ దాస్ చేసిన కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ భారత రాజ్యాంగ సభ భారత దేశ రిపబ్లిక్ యొక్క రెండు అధికారిక భాషలలో దేవనాగరి లిపిలో వ్రాయబడిన ఒకటిగా హిందీని రాజ్యాంగ సభ ఆమోదంతో స్వీకరించింది. 1949 సెప్టెంబరు 14వ తేదీన హిందీని జాతీయ భాషగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించగా, ఈ నిర్ణయం 1950 జనవరి 26 న అమల్లోకి వచ్చిన భారత రాజ్యాంగం ఆమోదించింది.

భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 343 ప్రకారం, దేవనాగరి లిపిలో వ్రాసిన హిందీని అధికారిక భాషగా స్వీకరించారు. మొత్తం మీద, భారత దేశంలో 22 షెడ్యూల్డ్ భాషలు ఉన్నాయి, వాటిలో రెండు అధికారికంగా యూనియన్ స్థాయిలో ఉపయోగించ బడతాయి: హిందీ, ఇంగ్లీష్. అధికారిక భాష హిందీ దేవనాగరిక లిపి నుంచి రూపొందించ బడింది. ఈ భాష ఇండో యూరోపియన్ భాష సంతతికి సంబంధించిన ఇండో-ఆర్యన్ శాఖకు చెందినది. హిందీ అంటే "పర్షియన్ కానుక" అని అర్థం. హిందీ" మరియు "హిందూ" అనే పదాలు పాత పర్షియన్ కు చెందినవి, ఇవి "సింధు నది"ని సూచించే సంస్కృత పేరు సింధు నుండి వచ్చాయి. దీని అర్థం " హింద్ (భారత దేశం) యొక్క లేదా చెందినది". హిందీ భాష చాలా వరకూ సంస్కృతం నుంచి గ్రహించ బడినది. అయితే కాలక్రమంలో ఉత్తర భారత దేశం లోని ముస్లిం ప్రభావం వల్ల పర్షియన్, అరబిక్, టర్కిష్ పదాలు హిందీలో చేరి ఉర్దూ భాష ఆవిర్భవించింది. మనం శుద్ధ హిందీ(ప్యూర్ హిందీ) భాషను రేడియోలలో, టి.వి. వార్తలలో వినవచ్చు. ప్రస్తుతం చలామణిలో ఉన్న హిందీ భాష చాలా వరకూ సులభతరం చేయ బడింది.

ఉత్తర భారత దేశంలో ఇస్లామిక్ పరిపాలన వచ్చిన తరువాత, పాత హిందీ పెర్షియన్, అరబిక్ నుండి అనేక రుణ పదాలను




సంపాదించింది. ఇది హిందూస్థానీ అభివృద్ధికి దారి తీసింది. అవధి మరియు బ్రజ్ భాష వంటి సాహిత్య ప్రామాణీకరణ ద్వారా హిందీ బెల్ట్ యొక్క వివిధ మాండలికాలు, భాషలు ప్రాముఖ్యతను సంతరించు కున్నాయి. మొఘల్ కాలం (1800 లు) చివరి భాగంలో భాషా ప్రతిష్టను పొందింది. ఆధునిక హిందీ, దాని సాహిత్య సంప్రదాయం 18 వ శతాబ్దం చివరిలో ఉద్భవించింది. ముందుగా దీనిని ఉత్తర భారత దేశం భాషగా (ప్రస్తుత పాకిస్తాన్ తో సహా ) బ్రిటిష్ వలస వాదులు, స్వదేశీ ప్రజలు స్వీకరించారు. 19 వ శతాబ్దం చివరలో, ఉర్దూ నుండి వేరుగా ఉన్న హిందూస్థానీ యొక్క ప్రామాణిక రూపంగా హిందీని మరింత అభివృద్ధి చేసే ఉద్యమం ఏర్పడింది. జాతిపిత మహాత్మా గాంధీ కూడా దేశంలో ఐక్యతను తీసుకు రావడానికి ఈ భాషనే వాడేవారు. ఈ భాషను "లాంగ్వేజ్ ఆఫ్ యూనిటి" అనేవారు. 9 రాష్ట్రాల్లో, 3 కేంద్రపాలిత ప్రాంతాలలో అధికార భాష కాగా, 3 రాష్ట్రాల అదనపు అధికార భాష. బీహార్, ఛత్తీస్‌గడ్, గుజరాత్ (అదనపు), హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మిజోరం (అదనపు), రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్ (బ్లాక్స్, డివిజన్లు లేదా 10 శాతం కంటే ఎక్కువ జనాభా ఉన్న జిల్లాల్లో) అండమాన్ మరియు నికోబార్ దీవులు, దాద్రా మరియు నగర్ హవేలి, డామన్ డయ్యూ, ఢిల్లీలలో రాజ్య మేలుతోంది.

1954 లో, భారత ప్రభుత్వం హిందీ వ్యాకరణాన్ని సిద్ధం చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసిందిబీ కమిటీ నివేదిక 1958 లో "ఏ బేసిక్ గ్రామర్ ఆఫ్ మోడరన్ హిందీ"గా విడుదలైంది. రాతలో ఏక రూపతను తీసుకు రావడానికి, కొన్ని దేవనాగరి అక్షరాల ఆకారాన్ని మెరుగు పరచడానికి, అలాగే ఇతర భాషల నుండి శబ్దాలను వ్యక్తీకరించ డానికి కృషి జరిగింది. ఇతరులు అర్థం చేసు కోవడాన్ని సులభమైన బాష హిందీ ఒక్కటేనని గుర్తు చేశారు. ప్రపంచంలోని చాలా దేశాలలో హిందీ భాష మాట్లాడుతారు. భారత దేశం వెలుపల, హిందీ మాట్లాడేవారు నేపాల్ లో 8 మిలియన్లు, యూ.ఎస్.ఏ లో 8,63,077, మారిషస్ లో 4,50,170బీ ఫిజీలో 3,80,000బీ దక్షిణాఫ్రికాలో 2,50,292బీ సురినామ్‌లో 1,50,000బీ ఉగాండాలో 1,00,000బీ యునైటెడ్ కింగ్‌డమ్‌లో 45,800బీ న్యూజిలాండ్‌లో 20వేలు, జర్మనీలో 20వేలు, ట్రినిడాడ్ మరియు టొబాగోలో 26వేలు, సింగపూర్‌లో 3 వేలు, మారిషస్, ట్రినిడాడ్, అమెరికా, దక్షిణాఫ్రికా, న్యూజిల్యాండ్ వంటి చాలా దేశాలలో ఇప్పటికీ హిందీ ముఖ్య భాషగా ఉంది. ఆసియా వెలుపల , భోజ్‌పురి , బిహారీ భాషలు , ఫిజియన్ మరియు ఇంగ్లీష్ ప్రభావంతో అవధి భాష (తూర్పు హిందీ మాండలికం) ఫిజీలో మాట్లాడ బడుతోంది. ఇది ఫిజీలో 1997 రాజ్యాంగం ప్రకారం "హిందుస్తానీ" గా పిలువబడే అధికారిక భాష. అయితే 2013 ఫిజి రాజ్యాంగంలో దీనిని " ఫిజి హిందీ " అని పిలుస్తారు. ఫిజీలో 3.8 లక్షల మంది మాట్లాడు తున్నారు. 2011 నేపాల్ జనాభా లెక్కల ప్రకారం నేపాల్‌లో సుమారు 77,569 మంది హిందీని మొదటి భాషగా, ఇంకా 1,225,950 మంది రెండవ భాషగా మాట్లాడతారు.

దక్షిణాఫ్రికాలో రక్షిత భాషగా, రాజ్యాంగం ప్రకారం,దక్షిణాఫ్రికా భాషా బోర్డు ఇతర భాషలతో పాటు హిందీ పట్ల గౌరవాన్ని ప్రోత్సహిస్తున్నది. ఉర్దూ మాట్లాడే చాలా మంది పాకిస్తానీయులకు హిందీ అర్థం చేసుకోవడం చాలా సులభం. ఇది హిందీ మాదిరిగానే హిందూస్థానీ భాష యొక్క ప్రామాణిక రిజిస్టర్‌బీ ఆధునిక హిందీ నేడు 250 మిలియన్లకు పైగా ప్రజలకు మొదటి భాషగా, 1.8 బిలియన్ల ప్రజలు మాట్లాడే భాషగా ఉంది. అంటే దేశంలో 1/8 వ ప్రజలు ఉపయోగించే భాషగా, దేశాన్ని ఏకం చేసే భాషగా హిందీ గుర్తించ బడుతోంది. జాతీయ భాషగా వర్ధిల్లుతోంది. హిందీ నేర్చు కోవడానికి చాలామంది ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆర్టికల్ 351 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు తమకు నచ్చిన భాషలో పని చేయడానికి స్వేచ్ఛను కలిగి ఉన్నాయి. స్థానికేతర హిందీ మాట్లాడే వారిపై బలవంతపు రుద్దడానికి విస్తృతమైన ప్రతిఘటన, ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో (తమిళనాడు వంటివి) 1963 అధికారిక భాషల చట్టం ఆమోదించడానికి దారితీసింది. ప్రపంచం లోనే ఎక్కువగా మాట్లాడే భాషలలో ఒకటిగా హిందీ భాషకు ప్రత్యేక గుర్తింపు ఉండడం గమనార్హం. అయితే మాతృభాషపై ఉన్న మమకారముతో సంబంధిత రాష్ట్రాలలో ప్రతివారికి విద్యా విధానాలు అందాలంటే తప్పని సరిగా మాతృభాష లోనే చదువు కోవాలి. విభిన్న భాషలు ఉన్న భారత దేశములో ఒకరి భావావేశాలు మరొకరు అర్థము చేసు కునేందుకు ఒక కనీస ఉమ్మడి భాష అవసరము ఎంతైనా ఉంది. ప్రపంచ దేశాల ప్రజలతో సంభాషించేందుకు ఇంగ్లీష్ కు ఉన్న ప్రాముఖ్యత మరియే ఇతర భాషకు లేదు. ఇంగ్లీష్ నేర్చుకోవడం తప్పనిసరి అవుతున్నది. ఈ విధంగా హిందీయేతర ప్రాంతాలలో మూడు భాషలు నేర్చుకోవడం కష్టతరము, ఇబ్బందులకు హేతువు అవుతుంది. కనుక హిందీని తప్పనిసరిగా నేర్చుకోమని బలవంత పెట్టకూడ దనేది విద్యావేత్తల అభిప్రాయం. నరేంద్ర మోడీ ప్రభుత్వం అందుకే ప్రాథమిక దశలో విద్యార్థులకు మాతృ భాషలో విద్య నేర్చుకునే విషయంపై ప్రధానంగా దృష్టి నిలిపింది.

## డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన నాయకులు



**వాస్తవ నేస్తం,అనంతగిరి:** మండల కేంద్రంలో రఘునాథ స్వామి దేవాలయం దగ్గర చింతకుంట్ల కోటయ్య ఇంటి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సరయు ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను మంగళగిరి కాంగ్రెస్ నాయకులు దేగ కొండయ్య, కొండపల్లి వాసు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంగబోయిన అంతయ్య, పందిరి వీరయ్య గారు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేగ కొండయ్య గారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ స్వచ్ఛమైన నీరు త్రాగాలని అప్పుడే ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించవచ్చు అని, గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## శాంతిఖని గనిపై ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బెల్లంపల్లి పట్టణం లోని శాంతిఖని గనిపై గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ముందుగా గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గని నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఎండీ అమీర్ ఖాన్ హెడ్ ఓవర్ మెన్, ఆవుల మహేష్ ఫిట్టర్ లను అభినం దించారు. ప్రమోషన్లు పొందిన ఉద్యోగు లకు ఆర్డర్ కాపీలను అందించారు. ఈ కార్యక్రమంలో రక్షణ అధికారి పి. రాజు, బీఎం ఇంచార్జి ముస్తఫా, వెంటిలేషన్ అధికారి పూర్ణచందర్, ఇంజనీర్ ప్రవీణ్, సీనియర్ అండర్ మేనేజర్ నాగవర్ధన్, సంక్షేమ అధికారి సత్యనారాయణ, ఏఐటియూసీ ఫిట్ కార్యదర్శి డి.తిరుపతి గౌడ్, యూనియన్ నాయకులు మరియు అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వాస్తవ నేస్తం,బెల్లంపల్లి:** మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం గొల్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను బిఆర్ఎస్ పార్టీ గ్రామ ఆధ్యకులు లింగంపల్లి రాజాం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేన్నల మండల ఎక్స్ పాక్స్ ఛైర్మన్ ఇందురీ రమేష్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు లింగంపల్లి రాజేష్, మాజీ సర్పంచ్ గడ్డం తిరుపతి గౌడ్, వార్డ్ సభ్యులు ప్రమోద్, గంగమల్లు శ్రీను, బి.ఆర్.యస్ యువకులు మొగిలి సురేష్, విఘ్నేష్, శ్రీను, భీమన్న, పున్నాం, రాజన్న తదితరలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వాస్తవ నేస్తం భీంపూర్:** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో, కార్యాలయాలలో, గ్రామపంచాయతీలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.తహశీల్దార్ కార్యాలయంలో ఇంఛార్జి తహశీల్దార్ హరిదాస్,మండల పరిషత్ లో ఎంపిడివో శ్రీనివాస్, పీహెచ్సి లో వైద్యాధికారి డాక్టర్ నిఖిల్ రాజ్,పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ లాల్ సింగ్ నాయక్,గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మాడావి లింబాజి,పార్టీ కార్యాలయాల్లో మండల అధ్యక్షులు,జాతీయ జెండా ఎగురవేశారు అనంతరం జాతీయగీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నప్రభ సంతోష్ జెడ్పీటీసీ సుధాకర్,వైస్ ఎంపీపీ గడ్డం లస్మాన్న,హెచ్ ఎమ్ శిల్ప,బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య,ఉపసర్పంచ్ రవీందర్ జాదవ్, నాయకులు పురుషోత్తం,జహుర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## దుబార్ పేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** మండలంలోని దుబార్ పేట్ గ్రామంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోసురావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చాహకటి అభిమాన్ హాజరయ్యారు. ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. విద్య ఒక ఆయుధం అని, విద్య ఉంటేనే సమాజంలో గౌరవించబడతారు అని అన్నారు. పోటీపడి విద్యాని అభ్యాసించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ కూచిపూడి నాట్య గురువుగా అవార్డు ప్రధానం



**వాస్తవ నేస్తం,మంచిర్యాల:** జిల్లా కేంద్రంలో బాలుర పాఠశాల మైదానంలో శనివారం జరిగిన 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంచిర్యాల జిల్లా కు చెందిన శ్రీ నందిని నృత్యాలయం ఫౌండర్, నాట్య విభూషని, డా? ఏపీజే అబ్దుల్ కలాం ఎక్స్ లెన్స్ అవార్డు గ్రహీత అన్నం కల్పన కూచిపుడి కు ఉత్తమ కూచిపూడి నాట్య గురువు గా జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంను అందుకున్నారు. కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ రాహుల్, డిసీపీ రామ్నాథ్ కేకన్, డిఎఫ్ఒ ఆసీస్ సింగ్ ఉన్నారు. నాట్య గురువు అన్నం కల్పన కూచిపూడి నృత్యంలో మరియు తెలుగు లిటరెచ్ లోను ఎంఎ పట్టా పొందారు. డ్రాయింగ్ లో హైయర్ డిప్లమా చేసి టి.టి.సి పూర్తి చేశారు. కూచిపూడి, శాస్త్రీయ నృత్యం జానపదం కలలలో నైపుణ్యత సాధించారు ఇదే స్ఫూర్తితో మంచిర్యాల జిల్లాలో శ్రీ నందిని నృత్యాలయం ను స్థాపించి గత 25 సంవత్సరాలు నిరంతరంగా నృత్యం శిక్షణ ఇస్తూ ఇప్పటివరకు 10వేల మంది నృత్య కళాకారులకు కళా విద్యను అందించి జిల్లా రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో అనేక నృత్య ప్రదర్శనలు చేశారు. వీటితోపాటు చిత్రలేఖనంలో కూడా విద్యార్థులకు శిక్షణ ఇస్తూ జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు గెలుచుకున్నారు. వారి అవార్డులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్స్ లెన్స్ అవార్డు, నాట్య విభూషణి, నాట్య సరస్వతి, నాట్య మయూరి, నాట్య శిరోమణి, నాట్య నృత్యమాల, నాట్య కీర్తి, అభినవ సత్యభామ, గజ పద్మమాల, గురుదేవోభవ, ఉత్తమ కూచిపూడి నాట్య కళాకారణి, ఉత్తమ నాట్య గురువు, లతో పాటు మరెన్నో అవార్డులు అందుకున్నారు.. ప్రతి సంవత్సరం జాతీయ స్థాయిలో జరిగే యూత్ ఫెస్టివల్ కు ఎన్నోసార్లు న్యాయ నిర్ణయితలుగా కూడా వ్యవహరించారు. అంతర్జాతీయ స్థాయిలో ఐదు సార్లు గిన్నిస్ రికార్డు సాధించారు. వీటితోపాటు తెలుగు బుక్ ఆఫ్ రికార్డు ట్రెడిషనల్ బుక్ ఆఫ్ రికార్డును కూడా సాధించారు.

# జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** గణతంత్ర దినోత్సవ సందర్భంగా కూకట్పల్లి బాగ్ అమీర్ బంగారు మైసమ్మ గుడి పక్కన వార్డ్ ఆఫీస్, బస్తీ దావకాన ముందు మేడ్చల్ జిల్లా బీసీ వికాస్ సమితి సభ్యులు కొట్టే వేణు, బాలకృష్ణ, మహేష్, ఆకుల నాగేష్, రాహుల్ తేజ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం, తెలంగాణ బీసీ వికాస సమితి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తెల్ల హరికృష్ణ హాజరై జెండా వందన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి గుండడి యాదయ్య, శ్రీనివాసరావు, గుండడి చంద్రశేఖర్, రము, స్థానిక బాగ్ అమీర్ గ్రామ ప్రజలు, పెద్దలు, పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రభుత్వ పాఠశాలకు చెందిన చిన్నారులు, స్కూల్ ప్రిన్సిపల్ రఘునాథ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అందరూ హాజరై జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ భారతీయులమైన మనం ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం, అతిపెద్ద భూభాగం మరియు అన్ని రకాల సంస్కృతి, సంప్రదాయాలు కలిగిన దేశంలో జన్మించినందుకు గర్విద్దాం, దేశ అభివృద్ధికి పాటుపడదామని తెలియజేశారు.

## చిన్నారులకు నోటు పుస్తకాలు పంపిణీ



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంఛార్జి జగదీశ్వర్ గౌడ్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ప్రజా నాయకుడు గుందడి యాదయ్య తో కలిసి భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ చిన్నారులకు నోటు పుస్తకాలు, పెన్సిల్ బాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయులమైన మనం ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం, అతిపెద్ద భూభాగం, అన్ని రకాల సంస్కృతి, సంప్రదాయాలు కలిగిన దేశంలో జన్మించినందుకు గర్విద్దాం, దేశ అభివృద్ధికి పాటుపడదామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపల్ రఘునాథ్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు అందరూ హాజరై జెండా వందన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు యాదగిరిరావు, శ్రీనివాసరావు, తెల్ల హరికృష్ణ, ఏకాంత గౌడ్, గుండడి చంద్రశేఖర, రము, స్థానిక బాగ్ అమీర్ గ్రామ ప్రజలు, పెద్దలు, పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవం వేడుకలు





**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** మండల కేంద్రములోని తహశీల్దార్ కార్యాలయంలో కొనతించు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ యండి యూసుఫ్ జాతీయ మండలములోని నాగేంద్ర నగర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీలో జాతీయ జెండాని సర్పంచ్ మంజుల బాలాజీ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. రైతుల వేషధారణలో రైతు కష్టాల గురించి తెలుపుతూ మండలములోని తాళ్లరాంపూర్ నవ్య భారతి విద్యనికేతన్ విద్యార్థుల ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. గుమ్మిర్యాల్ గ్రామ పంచాయతీలో జాతీయ పథకాన్ని సర్పంచ్ సోమ రాజారెడ్డి ఆవిష్కరించారు.





# స్థానిక వార్తలు

## జిన్నారం మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలో, అంబేద్కర్ విగ్రహం వద్ద, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో జిన్నారం మండల ఎంపీపీ ధమ్మగౌని రవీందర్ గౌడ్ జెండాను ఎగరవేసారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులు మన దేశం కోసం రచించినటువంటి భారత రాజ్యాంన్ని ఈరోజు అమలు పరిచిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఎన్నెన్నో త్యాగాల ఫలితమే మన ఈ స్వాతంత్ర భారతం అలాంటి దేశంలో గత 10 సంవత్సరాలుగా దొరల పాలనలో ఉన్న తెలంగాణ రాష్ట్రం బానిసత్వం నుంచి విముక్తి కలిగించుకొని మరో నవశేఖం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా శాంతికి చిహ్నం గా మూడు రంగులు బెలూన్స్ ను గాలిలోకి వదిలి స్వేచ్ఛ తెలంగాణలో అడుగుపెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఎంపీటీసీ జానా బాయ్ , ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, బిజెపి నాయకులు వంగేటి ప్రతాపరెడ్డి, పూడూరి సుధాకర్, దోమడుగు రమేష్, జిన్నారం మండలం ప్రభుత్వ అధికారులు మరియు ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేసిన దుర్గేష్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని అండూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల దుర్గేష్ సొంత డబ్బులతో గ్రామంలో గల స్కూలుకు పెయింట్ వేయించి, తన తల్లిదండ్రులైన బుచ్చమ్మ, చిన్నయ్య పేర్ల మీద అండూర్ గ్రామానికి వైకుంఠ రథం ఇప్పించడం జరిగింది గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఖదీర్ ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి కలిసి దుర్గేష్ ను ఘనంగా సన్మానం చేయడం జరిగింది దుర్గేష్ మాట్లాడుతూ గ్రామానికి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈరోజుల్లో తల్లిదండ్రులు ఉన్నా కూడా పట్టించుకోని కొడుకులు ఉన్నారు కానీ తల్లిదండ్రుల దీవెనలు ఎల్లవేళలా ఉండాలని తాను అందిస్తున్న సహాయ సహకారలకు తన తల్లిదండ్రుల పేర్లు ఎల్లవేళలా గుర్తుండాలని వారి పేర్ల మీద గ్రామంలో పలు సేవ కార్యక్రమాలు చేస్తున్న మానవత వాది పిచ్చ కుంట్ల దుర్గేష్ ను ప్రజలు వారు చేస్తున్న సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శశాంక్, గ్రామ సర్పంచ్ ఖదీర్, గ్రామ సెక్రెటరీ, ఉప సర్పంచ్, పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు 75 వ గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని జిన్నారం మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు ఈ కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ జానా బాయ్, ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, సత్యనారాయణ, రాజు గౌడ్, నరేందర్, జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యూ ల్యాండ్ లాబరేటరీ సౌజన్యంతో ఓవర్ హెడ్ ట్యాంక్ శంకుస్థాపన



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సౌజన్యంతో 30 లక్షల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, కాజిపల్లి సర్పంచ్ చిట్ల సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాయకోటి రాజేష్, ఎంపీటీసీ ఆకుల భార్గవ్, నాయకులు గద్దె నరసింహ, ప్రజా ప్రతినిధులు, న్యూ ల్యాండ్ యజమాన్యం, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలి



నీలం మధు ముదిరాజ్



**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలని నీలం మధు ముదిరాజ్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్కుల్ గ్రామపంచాయతీతో పాటు పలు కాలనిలలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ స్ఫూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతీ ఒక్కరూ గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బహు మతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. ఉపాధ్యాయుల వినతి ని పరిగణలోకి తీసుకుని విద్యార్థుల తాగునీటి కోసం ఎన్ఎంఆర్ యువసేన తరపున డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కవిత, ఉప సర్పంచ్, ఎంపీటీసీలు,వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు,యువజన సంఘాలు, విద్యార్థులు, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు







**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండలకేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్,కార్యాలయాలలో శుక్రవారం 75వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామ సచివాలయంలో సర్పంచ్, సౌజన్యకపిల్, తాహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మోతీరామ్,ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ లలిత భోజన్న, పోలీస్టేషన్లో ఎస్.ఐ. సాయికుమార్,ప్రాథమిక వ్యవసాయ రైతుసహకార సంఘంలో చైర్మన్ రత్నాకర్ రావు,జెండాలను ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని భారతరత్న, రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిచే 2, సంవత్సరాల 11 నెలల 18 రోజుల కాలాన్ని వెచ్చించి 1950 జనవరి 26న, అమల్లోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటామని విధిగారాజ్యాంగాన్ని ప్రతీభారతీయుడు గౌరవించాలని మహాత్మాగాంధీ,సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్,అల్లూరి సీతారామరాజు,సర్దార్ వల్లభాయ్ పటేల్, రాణిరుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి,బాలగంగాధర్ తిలక్,కట్ట బ్రాహ్మణ,తదితర ఎందరో స్వాతంత్ర సమరయోధుల ప్రాణత్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని,వారి త్యాగాలను మరువరాదని,వారు చూపిన మార్గంలో నడవాలని,వారు చేసిన సేవలను గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ నారాయణరెడ్డి, మండల తెరాస (బి.ఆర్.ఎస్.)కన్వీనర్ కరిపే శ్యాంసుందర్, డాక్టర్లు శైలజ,సందీప్,డి.టి. రవీందర్, ఎంపీడీవో సాల్మాన్ రాజ్,ఏ.పీ.ఓ, జగన్నాథ్,ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,డైరెక్టర్లు, నాయకులు,దార్వాడి కపిల్,బండి ప్రశాంత్,ఉపాధ్యాయులు,పి. హెచ్.సి, సిబ్బంది,మండల పరిషత్ సిబ్బంది,తాహసిల్దార్ సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది,యువతీ, యువకులు, విద్యార్థులు, పిల్లలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**వాస్తవ నేస్తం,వైరా:** పట్టణంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాలోతు రాందాస్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనేఅతి పెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం అని మన దేశాన్ని గణతంత్ర దేశంగా ప్రకటించిన సుధీనం ఈ రోజు అని సందర్భంగా దేశ ప్రజలందరికీ 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు వైరా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ జాతీయ జండా ను ఎగరవేశారు. వైరాలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలను వేద పాఠశాల నందు ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల వివిధ పాఠశాలల్లో గణతంత్ర వేడుకలు నిర్వహించారు మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఇన్చార్జి కమిషనర్ కరుణాకర్ రెడ్డి కౌన్సిలర్లు మాదినేని సునీత బానోతు లక్ష్మీబాయి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బొర్రా రాజశేఖర్ శీల వెంకట నర్సిరెడ్డి టి పి సి సి కార్యదర్శి కట్ట రంగారావు తమ్మి అశోక్ పొదిలి హరినాథ్. చింత నిప్పు సుధాకర్ మిట్టపల్లి నాగి లయన్స్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావ్ వైస్ డిస్టిక్ గవర్నర్ నంబూరు మధుసూదన్ రావు రాయపూడి వెంకటేష్ చింతో జు నాగేశ్వరరావు హనుమాయమ్మ వజినేపల్లి చక్రవర్తి తదితరులు గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను సన్మానించిన జర్నలిస్టులు



వాస్తవ నేస్తం,అనంతగిరి: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని అనంతగిరి మండల టీయూడబ్ల్యూజే(ఐజేయు) కమిటీ జర్నలిస్టులు శుక్రవారం కలిశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు అండగా ఉంటామని, సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం పూలమాలలు శాలువాలతో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల టీయూడబ్ల్యూజే(ఐజేయు) మండల అధ్యక్షులు తూములూరి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గోళ్ళ నరేష్ కుమార్, ఉపాధ్యక్షుడు రాహిముద్దీన్, బానోతు వీరన్న, గోళ్ళ ఉపేందర్, గోపతి వినోద్ కుమార్, రవీంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, RNI NO: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com